# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం । 29 ఆగస్టు 2025 । ■ 17 పేజీలు




17

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

■ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ■ ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలి

■ రాంపూర్, తిమ్మాపూర్, తపాలాపూర్, చింతగూడ గ్రామాల్లో పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

# ఇళ్లలోకి నీళ్లు.. చెరువులైన రోడ్లు

## ఎడతెరిపిలేని వానలతో జనజీవనం అస్తవ్యస్తం

■ విరుచుకుపడిన వాన.. ముంచెత్తిన వరద ■ రికార్డు వర్షాలతో అల్లకల్లోలం

■ నిర్మల్ జిల్లాలో 33 సెంటిమీటర్లు ■ జల విలయంతో నిర్మల్ విలవిల..

■ జల దిగ్బంధంలో పల్లెలు, కాలనీలు, ఇండ్లలోకి నీళ్లు ■ చెరువులకు గండ్లు.. నీటమునిగిన పొలాలు

■ సహాయ చర్యలపై సమీక్షించిన ఇంచార్జీ మంత్రి జూపల్లి ■ స్వర్ణ ప్రాజెక్టు ఎడమకాలువకు గండి

■ స్వర్ణ, కడెం, మత్తడి వాగు, గడ్డన్న ప్రాజెక్టు గేట్ల ఎత్తివేత ■ మరో 24 గంటలు భారీ వర్షాలు..

■ ఆదిలాబాద్‌లో భారీ వర్షం ■ నేడు విద్యాసంస్థలకు సెలవు

■ చెరువులకు గండ్లు.. నీట మునిగిన పంటలు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

వరద పోటెత్తింది. చిల్లుపడిందా అన్నట్టుగా ఆకాశం విశ్వరూపం చూపడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బుధ, గురువారాల్లో కురిసిన భారీ వర్షాలు జనజీవనాన్ని అతలాకుతలం చేశాయి. నిర్మల్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కుండపోతగా వాన కురిసింది. దీంతో నిర్మల్ జిల్లాను వరద దిగ్బంధనం చేసింది. ఈ వర్షానికి జిల్లా వ్యాప్తంగా జనజీవనం స్తంభించి పోయింది. స్వర్ణ, కడెం, మత్తడి వాగు, గడ్డన్న ప్రాజెక్టు గేట్ల ఎత్తివేశారు. వాగులు పొంగిపొర్లడంతో రోడ్లు తెగిపోయి పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంటలు మునిగిపోయి అన్నదాతలు పీకల్లోతు దుఃఖంలో మునిగి పోయారు. సారంగాపూర్ మండలం బోరిగాం వద్ద స్వర్ణ ప్రాజెక్టు ఎడమ కాల్వకు గండి పడింది. నర్సాపూర్ మండలంలోని దేవుని చెరువు కట్టకు గండి పడడంతో పంటచేలాన్ని నీట మునిగాయి. లక్ష్మణచందా మండలంలోని మునిపెల్లి వద్ద గోదావరి కుర్రులో చిక్కుకున్న ముగ్గురు పశువుల కాపర్లను ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కాపాడాయి. పలుచోట్ల పంటలు నీటి మునిగాయి. పలు రైళ్లు రద్దు కాగా మరికొన్ని రైళ్లను మళ్లించినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఒక వైపు రాష్ట్ర వ్యాప్తంగా వినాయక వేడుకల్లో జనమంతా ఉత్సాహంగా సాగుతున్న వేళ కొద్దికొద్దిగా మొదలైన చినుకులు ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో తీవ్ర రూపం దాల్చడంతో ఊహించని విపత్తు చోటు చేసుకుంది.









## ఓరియంట్ ఎన్నికల టెన్షన్

■ నేడు ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలు

■ మెజార్టీ లేకుంటే ఫలితాలు బ్రేక్..!

■ భారీగా పోలీసుల మోహరింపు






13

## పోలీసుల అదుపులో బ్యాంకు కుంభకోణం సూత్రధారి

■ ఎట్టకేలకు పోలీసులకు చిక్కిన బ్యాంకు క్యాషియర్ రవీందర్

■ నగలు, నగదు రికవరీపై దృష్టి ■ ఫైనాన్సియర్ల విచారణ

■ ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట ఖాతాదారుల ఆందోళన



వినాయకచవితి పురస్కరించుకొని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గణనాథులు కొలువు దీరాయి. బాజాభజంత్రీల మధ్య ఊరేగించి మండపాలకు తీసుకువచ్చి ప్రతిష్టించారు.

-లోపలిపేజీల్లో

## కొలువుదీరిన ఘననాథుడు



17

## మీకు అండగా మేమున్నాం.. ఆందోళన చెందవద్దు

■ ఎలాంటి సమస్య వచ్చినా కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వండి

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



# అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

- వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి
- ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి
- వరద ముప్పును ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
వర్షపాతం కారణంగా వరద పరిస్థితుల దృష్ట్యా అధికార యంత్రాంగం ప్రజా సంరక్షణలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల గోదావరి నది తీరం, మాతా శిశు ఆసుపత్రి పరిసరాలను ఆర్.ఐ. శిరీషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో వరద పరిస్థితులు ఏర్పడనున్న దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్నందున ప్రజలు ఎవరు అటువైపుగా వెళ్లకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తక్షణ సహాయం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటున్నామని, అత్యవసర సేవల నిమిత్తం పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఆసుపత్రికి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని, వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ మండలం పరిధిలోని ఎల్లంపల్లి ప్రాజెక్టును మండల తహసిల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి వివరాలను ఎల్లంపల్లి డి.ఈ.ఎ.ఈ. లను అడిగి తెలుసుకున్నారు. వరద నీటి ఇన్ ఫ్లో అధికంగా ఉన్నందున అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని తెలిపారు. అత్యవసర చర్యల కొరకు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వర్షపు నీటి నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగిస్తూ దోమల వృద్ధిని అరికట్టేందుకు ఆయిల్ బాల్స్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. ముల్కల్లలోని గోదావరి నది తీరాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లంపల్లి 40 గేట్లను ఎత్తి దిగువకు నీటి విడుదల...**

ఎగువ కురుస్తున్న వర్షాలకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు ముందు జాగ్రత్తగా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గుడిపేట గ్రామ శివారులోని గోదావరి నది ప్రాజెక్టు నుంచి రెండు లక్షల 30000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండటంతో 39 గేట్లు ఎత్తి 2,70,000 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు 38వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో నాలుగు గేట్లను ఎత్తి 27 వేల 197 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీనితో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఏడు లక్షల 65 వేల 798 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో 40 గేట్లను ఎత్తి ఎనిమిది లక్షల 28 వేల 882 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు తెలిపారు.



# పాలజ్‌లో కొలువుదీరిన కర్ర సత్య గణేశుడు



- ఒక ఊరు.. ఒకే గణేశుడు
- 13 రోజులు ప్రత్యేక పూజలు
- ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి సమీపంలో ఓ చిన్న కుగ్రామంలో కర్రతో తయారు

**కుభీర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో 2500 మంది జనాభా ఉంటారు. ఈ గ్రామం 1982లో పునరావాసంగా ఏర్పడింది. అప్పటి నుంచి ఇక్కడ వినాయక చవితి వచ్చిందంటే చాలు ఊరు ఊరంతా ఒకే మాట.. ఒకే బాటగా నిలుస్తారు. రాజకీయాలు, పార్టీలకతీతంగా ఐకమత్యంగా ఒకే వినాయకుడిని గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకుని ఒకే చోట పూజలు చేస్తారు. రెండేళ్ల కిందట ప్రత్యేకంగా మోక్ష(కర్ర) గణపతిని తయారు చేయించారు. దాదాపు రూ.4 లక్షలు వెచ్చించి ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి సమీపంలో ఓ చిన్న కుగ్రామంలో కర్రతో తయారు చేయించి గ్రామానికి తీసుకువచ్చారు. 13 రోజుల పాటు ప్రత్యేక పూజలు, అన్నదానాలు ఏర్పాటు చేస్తూ గ్రామస్థులంతా పనులకు వెళ్లకుండా వచ్చే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సేవలందిస్తారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా బోకర్ తాలూకా పాలజ్ గ్రామంలో బుధవారం బ్రహ్మ ముహూర్తంలో మహిమాన్విత కర్ర సత్య గణేశుడు వేద పండితుల మంత్రోత్సరణలతో కొలువుదిరాడు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. కొంగు బంగారంగా తలచి కొబ్బరి కాయలతో ముడుపులు కట్టి వెళ్తారు. నిమజ్జనం వరకు మినీ కుంభమేళాను తలపిస్తుంది. బైంసా నుండి తెలంగాణ, మహారాష్ట్ర, ప్రభుత్వాలు ప్రత్యేక బస్సులు నడుపుతారు. వేల సంఖ్యలో తరలి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు నిమజ్జనం వరకు తమ వ్యక్తిగత పనులను పక్కనబెట్టి మహిళలు, పురుషులు సైతం వినాయకుని సేవలోనే కొనసాగుతారు. భక్తులకు వసతి, తాగునీరు మరుగుదొడ్లు మూత్రశాలలో, సౌకర్యం కల్పించారు. ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది.



# స్వర్ణ ప్రాజెక్టును పరిశీలించిన

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో స్వర్ణ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. ప్రాజెక్టులోకి చేరుతున్న వరద నీటి ఇన్ఫ్లో, అవుట్ ఫ్లో పరిస్థితులను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు గేట్ల వద్ద ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తూ, సమీప గ్రామాల ప్రజలకు సమాచారం అందించాలన్నారు. ఈ పరిశీలనలో నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
వినాయక చవితి సందర్భంగా ఆదిలాబాద్ పట్టణంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ బుధవారం సందర్శించారు. పలు ప్రధాన కూడళ్లు, వినాయక ప్రతిమలు తయారు చేసే ప్రదేశాలు, సమస్యాత్మక ప్రాంతాలను ఎస్పీ సందర్శించి పరిశీలించారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. రహదారుల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పెట్రోలింగ్ కొనసా గించాలన్నారు. ఎస్పీతోపాటు వన్‌టౌన్, ట్రాఫిక్ సీఐ సునీల్ కుమార్ ఉన్నారు.



# ఐకమత్యానికి ఆదర్శం అబ్దుల్లాపూర్ గ్రామం

**లోకేశ్వరం, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
2500 జనాభా గల గ్రామంలో గత 30 ఏళ్లుగా ఓకే వినాయక విగ్రహాన్ని ప్రతిష్టిస్తూ ఐకమత్యానికి అబ్దుల్లాపూర్ గ్రామస్తులు ఆదర్శంగా నిలుస్తున్నారు. కుల మతాలకతీతంగా గ్రామస్తులందరూ 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో మద్యం, మాంసానికి దూరంగా ఉంటూ నియమ నిష్టలతో పూజలు చేస్తారు. మోక్ష కర్ర వినాయకున్ని దర్శించుకునేందుకు నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు పొరుగున గల మహారాష్ట్ర నుండి సైతం నిత్యం వేలాది మంది భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుంటున్నారు. అన్నదానం కోసం నిత్యం నాలుగైదు క్వింటాళ్ల బియ్యంతో వంటలు చేసి 11 రోజుల పాటు గ్రామస్తులందరూ అక్కడే భోజనాలు చేస్తారు. దీంతో ఆ 11 రోజుల పాటు పండగ వాతావరణం నెలకొని ఉంటుంది.

**పర్యావరణ పరిరక్షణ కోసం కర్ర విగ్రహం ప్రతిష్టాపన..**

పర్యావరణ పరిరక్షణలోనూ ఆ గ్రామస్తులు ఆదర్శంగా నిలుస్తున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం దాదాపు రూ. 4 లక్షలు వెచ్చించి కర్ర వినాయకుడిని తయారు చేయించారు. ఆ విగ్రహానికి 11 రోజులు పూజలు చేసిన అనంతరం గ్రామంలో ఊరేగించి గోదావరి నదిలో జలాభిషేకం చేయించి



ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో ఉంచుతారు.

**11 రోజుల పాటు మాంసం మద్యం విక్రయాలు బంద్..**

ఆ గ్రామస్తులు 11 రోజుల పాటు మాంసం, మద్యానికి దూరంగా ఉంటారు. అలాగే 11 రోజుల పాటు వాటి విక్రయాలను నిలిపివేస్తారు. గ్రామ అభివృద్ధి కమిటీ సూచనలు ప్రతి ఒక్కరు అనుసరిస్తారు.

# కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి

**దిలావర్‌పూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
దిలావర్‌పూర్ మండలంలోని కాండ్లి గ్రామంలో తెల్లతవారు జామున కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి చెందాయి. గొర్రెల కాపరి శ్రీధర్ రోజులాగే గొర్రెలను తమ కొట్టంలో ఉంచడంతో కుక్కలు కొట్టంలో చొరబడి చంపేశాయి. తనకు జీవనాధారమైన రెండు లక్షల విలువ చేసే గొర్రెలు మృతి చెందయని శ్రీధర్ వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరుతున్నారు.



# కుమ్రంభీం జిల్లాలో భారీ వర్షం




**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం గురువారం ఉదయం వరకు కురిసింది. జిల్లాలోని రెబ్బెనలో అత్యధికంగా వర్షపాతం నమోదు అయింది. పలు మండలాల్లో వాగులు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో రాక పోకలు నిలిచి పోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని వర్షాపాతానికి సంబంధించి పరిస్థితులపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు ఫోన్ చేసి ఆరా తీశారు. అధికారులను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూడాలని ఆదేశాలజారీ చేశారు. జిల్లాలోని ప్రధాన ప్రాజెక్టులైన కుమరం భీం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుండడంతో బుధవారం రెండు గేట్లు ఎత్తి నీటిని వదిలిన అధికారులు గురువారం ఉదయం వరకు మూడు గేట్లను మీటర్ మేర ఎత్తి 6,324 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. వట్టివాగు ప్రాజెక్టు కూడా వరద పెరగడంతో నాలుగు గేట్లు ఎత్తి 6,500 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. వాతావరణ శాఖ సూచన హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉత్తర్వులు జారీ చేశారు.

**కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్‌లో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఒక వైపు పండుగ వేడుకలు చేసుకునేందుకు కూడా బయటికి పోలేని పరిస్థితి ఏర్పడింది. భారీ వర్షం కురియటంతో వివిధ కాలనీల్లోకి వర్షం నీరు వచ్చింది. అలాగే పెద్దవాగు పరిసరా ప్రాంతాల ప్రజలను రెవిన్యూ అధికారులు అప్రతమత్తం చేశారు.

**దహెగాం :** మండల వ్యాప్తంగా బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 7.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా లోతట్టు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. గ్రామ సమీపంలోని లోలెవల్ రోడ్డుడ్యాంలు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పంట చేలలోకి వెళ్లిన రైతులు, కూలీలు గంటల తరబడి వేచి చూసి వరద ప్రవాహం తగ్గగానే ఇళ్లకు చేరుకున్నారు. ఎస్సై విక్రమ్ వరద ప్రవాహాన్ని పరిశీలించారు. సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**సిర్పూర్(యు) :** మండలంలో గురువారం ఉదయం భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి వాగులు, ఒర్రెలు పొంగి పొర్లాయి. పంట చేనులు పూర్తిగా నీటనీమునిగాయి.

## జీఎన్‌ఆర్ కాలనీలో పర్యటించిన కలెక్టర్

**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిఎన్‌ఆర్ కాలనీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం రాత్రి పరిశీలించారు. వర్షాల కారణంగా తలెత్తే ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన కలెక్టర్, అధికారులు వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కాలనీలో వరద నీరు ప్రవహించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలిపారు. ఎన్డీఆర్ఎఫ్ టీంలు సిద్ధంగా ఉన్నాయని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 9100577132ను సంప్రదించాలని ఈ సందర్భంగా సూచించారు.



## ప్రమాదకరంగా కల్వర్టు గుంత

**బోథ్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని కల్లు బట్టి సమీపంలో కల్వర్టు పై గుంత ప్రమాదకరంగా మారిందని వాహనదారులు వాపోతున్నారు. వాహన దారులు మాట్లాడుతూ.. నిత్యం రద్దీగా ఉండే దారిలో కల్వర్టుపై గుంత ప్రమాదకరంగా మారిందని ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్న ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. వాహనాలు వెళుతున్న సమయంలో గుంతను తప్పించబోయి పడిపోయే ప్రమాదం ఉంది. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు పై ఏర్పడిన గుంతకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



## నిరంతరం అప్రమత్తంగా ఉండండి

### కలెక్టర్లకు ఇంచార్జీ మంత్రి జూపల్లి ఆదేశం

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశించారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. శాఖలవారీగా తీసుకోవాల్సిన చర్య ల గురించి వివరించారు. ఆయా జిల్లాలోని రిజర్వాయర్లకు సంబంధించిన ఇన్, అవుట్ ఫ్లో వివరాలపై ఆరా తీశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టంపై నివేదిక తయారు చేయాలని సూచించారు. చెరువులు, కాలువలకు గండ్లు పడితే వెంటనే పూడ్చివేయాలని, రోడ్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. ఎగువనకురుస్తున్న భారీ



వర్షాల నేపథ్యంలో పెన్‌గంగా ఉధృతంగా ప్రవహిస్తున్నందున ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్, హెల్త్ అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని తెలిపారు. పొంగుతున్న వాగులు దాటే ప్రయత్నం చేయకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.



## మత్తడి వాగు ప్రాజెక్టు నీటి విడుదల

**తాంసి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
బుదవారం కురిసిన భారీ వర్షాలతో తాంసి మండలంలోని వడ్డాడి మత్తడి ప్రాజెక్టులోకి ఎగువ నుండీ భారీ నీటి ప్రవాహంతో నీరు చేరడంతో రెండు గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి సామర్థ్యం 277.50 మీటర్లు కాగా ప్రస్తుతం 277.20 చేరుకుంది. ఎగువ నుండి భారీ వర్షాలతో ప్రాజెక్టులోకి నీరు ఇన్ఫ్లో 1100 .0 క్యూసెస్ చేరగా.3032. 0 క్యూసేస్ నీటిని దిగువకు నీటిని వదిలినట్లు ప్రాజెక్ట్ జేఈ హరీష్ తెలిపారు. ఇంకా భారీ వర్షాలు కురిసినట్లయితే మరో మూడు గేట్లు కూడా ఎత్తివేసే అవకాశం ఉందని ప్రాజెక్టు దిగివక ఉన్న గ్రామాల ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

## కొంపముంచిన పురుగుల మందు

### ఎండిపోయిన 4 ఎకరాల పత్తి !

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ రైతును పత్తి మందు కొంపముంచింది. వివరాల్లోకి వెళితే.... ఆసిఫాబాద్ మండలంలోని అంకుశాపూర్ గ్రామానికి చెందిన బోయిని మల్లేష్ వారం క్రితం... పట్టణంలోని ఓ ఫర్టిలైజర్ షాపులో పత్తి మందును కొనుగోలు చేసాడు. ఈ తరుణంలోనే తన 9 ఎకరాల పత్తికి పిచికారి చేశాడు. అయితే ఆ ఫెస్టిసైడ్ ప్రభావంతో నాలుగు ఎకరాల పత్తిపంట ఎండిపోయింది. దీంతో ఆ ఫర్టిలైజర్ షాపులో ఆందోళనకు దిగాడు బాధిత రైతు. షాపు యజమాని మాత్రం సంబంధిత కంపెనీకి సమాచారం ఇచ్చి.. పంట పరిశీలించిన తర్వాత పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. కాగా, పది రోజుల క్రితం ఇదే తరహాలో గొల్లగూడ గ్రామానికి చెందిన రుకుం సాంబయ్య మూడు ఎకరాల పత్తిపంటకు మందు పిచికారి చేయగా, పంట ఎండిపోయింది.



## బిద్రెల్లి వాగు ఉధృతితో నిలిచిపోయిన రాకపోకలు

- చెరువులకు గండ్లు.. నీట మునిగిన పంటలు
- పరిస్థితిని సమీక్షించిన బైంసా అడిషనల్ ఎస్పీ..

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
బాసర మండలంలోని బిద్రెల్లి వాగు గురువారం భారీ వర్షంతో ఉధృతంగా ప్రవహించడంతో నిజామాబాద్, బైంసాకు రాకపోకలు గురువారం నిలిచిపోయాయి. బుధవారం రాత్రి నుండి గురువారం మధ్యాహ్నం వరకు భారీ వర్షం కురియడంతో బిద్రెల్లి వాగు ఉధృతంగా ప్రవహించడంతో బాసర, బైంసా ,రహదారిపై ఉన్న బ్రిడ్జి పై నుండి వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో నిజామాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు బిద్రెల్లి గ్రామంలో ఆగిపోయాయి. భైంసా వైపు నుండి వచ్చే వాహనాలు బ్రిడ్జి ఇవతల వైపు ఆగిపోయాయి. దీంతో రోడ్డు ఇరువైపులా వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి. ప్రయాణికులు, వానదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న బైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కూమార్, ముథోల్ సిఐ మల్లేష్ పరిశీలించారు. వాగు ఉధృతి తగ్గిన తర్వాతే వాహనాలను అనుమతించాలని పోలిసులకు



సూచించారు.బైంసా వైపు నుంచే వచ్చే వాహనాలను సిఐ మల్లేష్, పోలీసులు నిలిపివేయించారు. వాహనాలు వెళ్లకుండా పోలీసులు భారీ గేట్లను ఏర్పాటు చేశారు. నిజామాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలను బాసర ఎస్ఐ, పోలీసులు వాహనాలను బిద్రెల్లి వద్ద ఆపివేశారు. వాగు ఉధృతి తగిన తర్వాతనే వెళ్లాలని పోలీసులు సూచించారు. అత్యవసరం ఉంటే ప్రజలు బయటకు రావద్దని, వాగులను దాటేందుకు సహసం చేయవద్దని పోలీసులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఇతర మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు పేర్కొంటున్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టండి



## ఉమ్మడి జిల్లా పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెలికాన్ఫరెన్స్

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఇతర సీనియర్ నేతలు ఈ టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో వర్ష సూచన ఆధారంగా అనేక సూక్ష్మమైన అంశాలపై దృష్టి పెట్టేవాళ్ళమని చెప్పారు. ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ విభాగాలతో నిరంతర సమన్వయం చేసుకుంటూ పనిచేసేవాళ్ళమని గుర్తుచేశారు. 'దురదృష్టవశాత్తు, ఈ ప్రభుత్వం మనం స్పందించి ఒత్తిడి తీసుకువచ్చే వరకు కూడా పెద్దగా స్పందించడం లేదు. ప్రజల వెంట నిలబడే పార్టీ మనది కాబట్టి, కార్యకర్తలు ప్రజల కష్టాల్లో అండగా నిలబడాలి. కార్యకర్తల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ప్రతి ఒక్కరూ సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలి. వరదల్లో చిక్కుకున్న వారికి, వర్షాల వల్ల నష్టపోయిన వారికి తక్షణ సహాయం అందించాలి. తీవ్రమైన వరద ఉన్నచోట ఆహారం, తాగునీరు వంటి నిత్యావసరాలు అందించాలి. బురద నిండిన ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం అవసరమైతే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, వ్యాధులు ప్రబలకుండా చూడాలి. మనం చేసే ప్రతి సహాయకార్యాన్ని ప్రజల దృష్టికి తీసుకువెళ్ళి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు భోజన వసతి ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.



## అందకూర్ అలుగు వద్ద
# కోతకు గురైన రహదారి

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

బుధవారం సాయంత్రం నుండి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు కుంటాల మండలంలోని కల్లూర్-కుంటాల రహదారి మార్గం ప్రమాదకరంగా మారింది. వర్షపు వరద ఉధృతితో అందకూర్ అలుగు వేగంగా ప్రవహించడంతో ఆ ప్రాంతంలోని రోడ్డు కోతకు గురైంది. దీంతో రోడ్డుకు ఒక వైపు కోతకు గురై, రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. వంతెనపై భారీగా బుంగ చేరడంతో ద్విచక్రవాహనాలు, ఆటోలు మినహా ఇతర వాహనాల రాకపోకలు చేపట్టే పరిస్థితులు లేకుండా పోయాయి. వర్షం పరిస్థితి ఇలాగే కొనసాగితే కల్లూర్-కుంటాల రోడ్డు మార్గంలో పూర్తి స్థాయిలో రవాణాకు ఆటంకం కలిగే పరిస్థితులున్నాయని ఆ రూట్లో ప్రయాణం చేసే వాహనదారులు వాపోతున్నారు. మరోపక్క భైంసా పట్టణంలోని గడ్డెన్న వాగు ప్రాజెక్టులో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు వరద గేట్లను వదిలి నీటిని దిగువకు వదులుతున్నారు. రాత్రి రెండు గేట్లను వదలగా, ప్రస్తుతం ఒక గేటును వదిలి 2200 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.



# బాసర వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

- ఎగువన వర్షాలతో పెరిగిన ప్రవాహ ఉధృతి
- బాసర, ఓని గ్రామాలకు నిలిచిన రాకపోకలు...
- నీట మునిగిన పత్తి, సోయా పంటలు
- అధికారులు అప్రమత్తత, ప్రజలకు హెచ్చరిక



**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

తెలంగాణలోని బాసరలో గోదావరి నది ఉగ్రరూపందాల్సింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తోంది. మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నుంచి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వైపు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, పోలీసు, వైద్య, పంచాయతీరాజ్ శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలతో తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీవో గంగాసింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అభిమన్యు, ఏపీఓ సదానంద చారి, ఈవో ప్రసాద్ గౌడ్, ఎస్ఐ శ్రీనివాస్లు గోదావరి పుష్కర ఘాట్ల వద్ద ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. బాసర వద్ద పుష్కర ఘాట్లు నీటమునిగాయి. దీంతో నదిలో స్నానాలకు ఎవరినీ అనుమతించడం లేదు. బారికేడ్లు ఏర్పాటు చేశారు.

**రాకపోకలకు అంతరాయం..**

గోదావరి ఉధృతి కారణంగా ప్రధాన రహదారిపైకి వరద రావడంతో బాసర మండలం ఓని, కౌటా, సాలాపూర్, సావర్గం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. సమీపంలోని సోయా, పత్తి పంటలు నీటమునిగాయి. లోతట్టు, నదీ పరీవాహక గ్రామాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

# భారీ వర్షాలు.. పొంగిపొర్లుతున్న వాగులు



**బోథ్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భారీ వర్షం పడుతుండడంతో బోథ్ మండలంలోని ధన్నూర్ (బి), నక్కల వాడ, పాత కరత్వాడ, కంటేగామా-నిగిని, చింతల బోరి గ్రామాలకు వెళ్లే దారిలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. రాత్రి ధన్నూర్ బ్రిడ్జిపై నుంచి పారుతున్న వరద ప్రవాహంలో బైక్‌పై వస్తున్న శంకర్ అనే వ్యక్తి వాగులో కొట్టుకుపోయి సురక్షితంగా బయటపడ్డాడు. బుధవారం రాత్రి పొచ్చేర సబ్ స్టేషన్ పై పిడుగు పడటంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మరమ్మత్తులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్ధరించారు. సోనాల వజ్జర్ ప్రధాన రహదారిపై ఉన్న లో లెవెల్ వంతెన పై నుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయాయి. వాగులు ఉధృతంగా ప్రవహిస్తూ పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. భారీ వర్షాలు పడుతుండడంతో నేరడిగొండ మండల కేంద్రంలోని పలు కాలనీలు నీట ముగిసిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పలు కాలనీలు పరిశీలించారు. ధన్నూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో సీఐ వెంకటేశ్వరావు, ఎమ్మార్వో సుభాష్ చంద్ర, ఎస్సై శ్రీసాయి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రమాదాలు జరగకుండా బోథ్ పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. అటు వైపుగా వాహనాలను అనుమతించడం లేదు.





## ఆ 4 గంటలు మాత్రమే
# సౌండ్ సిస్టమ్
## హైకోర్టు సంచలన ఆదేశాలు

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

నేడు దేశ వ్యాప్తంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఉత్సవాల కోసం ఊరూవాడా ముస్తాబుచేశారు. అయితే ఉత్సవాల నిర్వహణపై తెలంగాణ హైకోర్టు నిబంధనలు విధించింది. సికింద్రాబాద్ ఎంఈఎస్ కాలనీకి చెందిన ప్రభావతి అనే మహిళ తన ఇంటికి ఆనుకుని మండపాలు ఏర్పాటు చేశారంటూ హైకోర్టును ఆశ్రయించింది. ఇంకా పలువురు సైతం గణేశ్ ఉత్సవాల నేపథ్యంలో పిటిషన్లు వేశారు. పిటిషనర్ల అభ్యంతరాలను పరిష్కరించాలని హైకోర్టు అధికారులను గతంలో ఆదేశించింది. అయినా పట్టించుకోకపోవడంతో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చే సమయంలో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని పోలీసులను, అధికారులను ఆదేశించింది.

**హైకోర్టు నిబంధనలు:**

- ◆ పొల్యూషన్ యాక్ట్ లోని నిబంధనల మేరకు సాయంత్రం 6 గంటలు- రాత్రి10 గంటల వరకు మాత్రమే సౌండ్ సిస్టమ్‌ను అనుమతించాలని స్పష్టం చేసింది.
- ◆ సౌండ్‌ను నిబంధనల ప్రకారం నిర్దేశించిన డెసిబెల్ స్థాయి దాటకుండా చర్యలు తీసుకోవాలి.
- ◆ స్కూల్స్, హాస్పటల్స్, వృద్ధాశ్రమాలు ఉండే వైపు లౌడ్ స్పీకర్లు పెట్టొద్దు.
- ◆ సౌండ్‌ను డెసిబుల్ మీటర్లతో చెక్ చేయాలి.
- ◆ మండపాలు ఏర్పాటు చేసిన ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆగిపోకుండా నిర్వాహకులు చూసుకోవాలి.
- ◆ నిమజ్జనాలు పూర్తయిన తర్వాత మండపాలుఏర్పాటు చేసిన ప్రాంతాన్ని నిర్వాహకులు శుభ్రం చేయాలి.
- ◆ ఫైర్ ఇంజన్లు, అంబులెన్స్ లు వెళ్లేలా.. ట్రాఫిక్‌కు సమస్య లేకుండా మండపాలు ఏర్పాటు చేయాలి.
- ◆ మండపానికి కరెంట్ కనెక్షన్ ఇవ్వడం కోసం తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలి.
- ◆ ట్రాఫిక్‌కు అడ్డు లేకుండా, ఇళ్లు, ఆస్పత్రులకు వెళ్లే మార్గాలకు ఆటంకం లేకుండా మండపాలు ఉండాలి.
- ◆ విగ్రహాలను సాధ్యమైనంత వరకు స్థానికంగా ఉన్న బహిరంగ ప్రదేశాలు, మైదానాల్లో ప్రతిష్ఠించాలి.
- ◆ స్థానికుల నుంచి ఫిర్యాదులు తీసుకునేందుకు హెల్ప్ డెస్క్‌లు పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసుకోవాలి.
- ◆ మండపాల దగ్గర నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి. ఏం జరిగినా బాధ్యత వహించాల్సిఉంటుంది.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

**బెజ్జూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండల కేంద్రంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు సామల తిరుపతి మాట్లాడుతూ కాలుష్య నివారణలో భాగంగా తమ వంతుగా గత కొద్ది సంవత్సరాలుగా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ ఏడాది కూడా మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ప్రజలందరూ కూడా మట్టి వినాయక విగ్రహాలను పూజించి కాలుష్య నివారణకు తమ వంతుగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కనికుట్ల వెంకటేష్, కనికుట్ల శ్రీనివాస్, సామల శ్రీకాంత్ ,సామల సత్యనారాయణ, ఇప్పకాయల శంకర్, ఆల్లె సంతోష్, సామల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# కొలువుదీరిన లంబోదరుడు

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక చవితి పండుగను ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. భారీ వర్షాలు పడే సూచనలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటునే వేడుకలను నిర్వ హించుకోవాలన్నారు. హైదరాబాద్ తరహాలో ఆదిలాబాద్ లో కూడా పెద్ద ఎత్తున వేడుకలు జరుగుతాయని, మండపాల నిర్వాహకులు భద్రతపరమైన పూర్తి స్థాయి చర్యలు తీసుకోవా లని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎలాంటి నష్టం జరగకుండా సంతోషంగా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని చెబుతూనే ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

**కొలువుదీరిన గణనాథునికి పూజలు..**
ఆదిలాబాద్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని స్వయంగా మట్టి గణపతి ప్రతిమను ప్రతిష్ఠించారు. భక్తిశ్రద్ధలతో గణనాథునికి ఘనంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. గణపతి ఉత్సవాలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పోలీసులు సూచనలను పాటిస్తూ, వర్షం దృష్ట్యా జాగ్రత్తలు పాటిస్తూ ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు. ఏఎస్పీ సురేందర్ రావు, డీఎస్పీలు శ్రీనివాస్, ఇంద్రవర్ధన్ పాల్గొన్నారు.

**వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**
వినాయక చవితి వేడుకల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వినాయక్ చౌక్ శ్రీ శిశు మందిర విద్యాలయంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎ సమితి ఆధ్వర్యంలో గత 55 ఏళ్లుగా గణేష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.



**పట్టణంలో వినాయక చవితి శోభ..**
వినాయక చవితి సందర్భంగా పట్టణంలో పండగ శోభ సంత రించుకుంది. ఉదయం నుంచే గణపతి ప్రతిమలను తీసుకెళ్లేం దుకు పెద్ద ఎత్తున భక్తులు రావడంతో ప్రధాన కూడళ్లు రద్దీగా మారాయి. వర్షంలో సైతం ప్రత్యేక వాహనాల్లో గణనాథులను ప్రతిష్టపనకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పట్టణంలోని ఆయా కాలనీలలో గల మండపాల్లో కొలువుదీరిన గణనాథులతో పట్టణంలో వినాయక శోభ సంతరించుకుంది.




## మట్టి గణపతి ప్రతిమల పంపిణీ

**మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
'మట్టి' గణపతులను పూజిస్తూ కొందరు భక్తిమార్గంలో పయనిస్తున్నారు. గత కొన్నేళ్లుగా మట్టి గణపతుల ప్రాముఖ్యతను వివరించే ప్రయత్నం చేస్తున్నారు. మంచిర్యాల జిల్లా భీమిని మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎం.పి.పి పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ లు గత 3 సంవత్సరాలుగా పర్యావరణ హితమే పరమ వారిగా మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు పంపిణీ చేస్తున్నారు. మంగళవారం జగ్గయ్యపేట ఫిల్లింగ్ స్టేషన్ వద్ద కుటుంబ సమేతంగా కలిసి 200 మట్టి గణపతి ప్రతిమలను భక్తులకు అందించారు. సంఘర్స్ రాజేశ్వర రావు పూజారితో గణపతి నవరాత్రి సందర్భంగా గణనాథుని విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజించడం వలన నీటి వనరులు కలుషితం కాకుండా ఉంటుందన్నారు. రసాయనిక రంగుల విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు పొంచి ఉంది అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత తెలియజేసే పండుగ వినాయక చవితిని, మట్టితో రూపొందించిన విఘ్నేశ్వరుడికి పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి వివిధ రకాల పత్రాలతో పూజిస్తే పర్యావరణాన్ని కాపాడడంతో పాటు జీవరాశి మనుగడకుహాని కలగకుండా ఉంటుందని, పండుగను ఆస్వాధించినట్లవుతుందన్నారు.

## లోలెవల్ వంతెనపై ప్రవహిస్తున్న వడ్తల్ వాగు

### రాకపోకలకు అంతరాయం

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని బారీ వర్షంతో గురువారం వడ్తల్ వాగు లోలెవెల్ వంతెన పై నుండి ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుండి వర్షం కురవడంతో వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈవిషయం తెలుసుకున్న వడ్తల్,బోరిగాం పంచాయతీ కార్యదర్శులు సురేష్,పద్మజ తమ పంచాయతీ సిబ్బంది తో కలిసి పరిశీలించారు. ముథోల్ నుండి అబ్దుల్లాపూర్ వైపు వేళ్ళే వాహనాలకు అంతరాయం అంతరాయం ఏర్పడింది. ముథోల్ నుండి అబ్దుల్లాపూర్ వయా లోకేశ్వరం వైపు వేళ్ళే వాహన దారులు ఈవిషయం గమనించాలని స్థానికులు పేర్కొంటున్నారు. ఇటువైపు వెళ్లే వాహనదారులు ఇతర మార్గాలను ఎంచుకోవాలని కోరుతున్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**జన్నారం, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
కురుస్తున్న భారీ వర్షాలు అనే పద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ అన్నారు. మండలంలోని రోటి గూడ తపాలాపూర్, చింతాగుడా, మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో అధిక వర్షాలకు నీరు నిలిచిన ప్రదేశాలను పరిశీలించి జెసిబి సాయంతో సమస్యను పరిష్కరించారు. రోటి గూడ గ్రామంలో వండెరె వాగు ఉధృతంగా ప్రవహించడంతో అటువైపు ఎవరు వెళ్లకూడదని , ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. అధిక వర్షాలకు నదులు,వాగులు,చెరువులు, కల్వర్టులు బ్రిడ్జిల దగ్గరకు వెళ్ళవద్దు అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకపోవడం మంచిదన్నారు. కరెంటు స్తంభాలు,వైర్లను ముట్టుకోవద్దన్నారు. చిన్నపిల్లలను ఇంట్లోనే ఉంచండి, బయటకు రానివ్వదు తల్లిదండ్రులకు సూచించారు. భారీ వానలు వరదలు నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నా మన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

### వరదలపై గందరగోళం

## క్రియేట్ చేయవద్దు

**ప్రజలను భయభ్రాంతులకు గురిచేయవద్దు**

**పోలీసుల రిక్వెస్ట్**

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**




భారీ వర్షాలు, వరదల కారణంగా రాష్ట్రంలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. ముఖ్యంగా నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, జిల్లాల్లో వాగులు, నదులు పొంగిపొరలాగా.. పలుచోట్ల చెరువులు కట్టలు తెగి ఊళ్లన్నీ జలమయం అయ్యాయి. అయితే వరదల్లో చిక్కుకున్న వారిని ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు రెస్క్యూ ఆపరేషన్లు చేసి రక్షించాయి. అయితే వరదలపై పలువురు సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. పాత వీడియోలు షేర్ చేస్తూ ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తున్నారని.. దయచేసి అలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తూ, గందరగోళం సృష్టించవద్దని తెలంగాణ పోలీసులు రిక్వెస్ట్ చేస్తున్నారు. వరదల సమాచారాన్ని షేర్ చేసేముందు తొలుత నిర్ధారించుకోవాలని తెలిపారు. అధికారిక ఖాతాల్లో లేదా ప్రభుత్వ యంత్రాంగం ద్వారా నిర్ధారించుకున్న తర్వాతే సమాచారాన్ని పోస్ట్ చేయాలని కోరారు. వరదలకు సంబంధించిన పాత వీడియోలు వైరల్ అయ్యే అవకాశం ఉంటుందని, అలాంటి వాటిని నమ్మి భయపడవద్దని ప్రజలకు సూచించారు.

## మొక్కలు నాటిన నాయకులు

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని అష్ట గ్రామంలో గురువారం రోజు ఎమ్మెల్యే రామారావు పటేల్ జన్మదిన సందర్భంగా బిజెపి నాయకులు, అభిమానులు మొక్కలు నాటారు. పాఠశాల, రామాలయ ఆవరణలో పండ్లు, పూల మొక్కలను నాటి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని వారు కొనియాడారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు సతీష్ రెడ్డి, అరవింద్ రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# వడ్తల్ వాగును పరిశీలించిన తహసీల్దార్

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలంలోని వడ్తల్ వాగు పొంగి ప్రవహించడంతో లో లెవెల్ వంతెన పై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది . దీంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. ఏ విషయం తెలుసుకున్న తహసిల్దార్ శ్రీలత వడ్తల్ వాగును గురువారం మధ్యాహ్నం పరిశీలించారు. పలు వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముథోల్ నుండి అబ్దుల్లాపూర్ వయా లోకేశ్వరం వెళ్లే వాహనదారులు ఈ రోడ్డు కుండా ప్రయాణించవద్దని తహశీల్దార్ సూచించారు. ఇతర రోడ్డు మార్గాలను ఎంచుకోవాలని కోరారు.అలాగే వర్షంతో మండలంలోని బోరిగాం గ్రామంలో తడిసిన, కూలిన ఇండ్లను తహశీల్దార్ పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వచ్చే ఆర్థిక సాయాన్ని అందజేస్తామన్నారు. ఈమే వెంట నాయబ్ తహశీల్దార్ తెలంగ్ రావ్,ఆర్ఐ నారాయణ రావు పటేల్, తదితరులు ఉన్నారు.



# అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

■ భారీ వర్షాల దృష్ట్యా ప్రజల రక్షణ దిశగా పకడ్బందీ చర్యలు ■ గర్భిణీలకు మెరుగైన వైద్యసేవలందించాలి ■ గోదావరి తీర ప్రాంతాల్లో సాహసాలు చేయవద్దు ■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల రక్షణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో వరద ఉధృతిని ఎంపిడిసిఎల్ ఎస్ఈతో కలిసి పరిశీలించి, మాత శిశు ఆసుపత్రిని సందర్శించి ఆర్.ఎం.ఓ.లు భీష్మ, శ్రీధర్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు హరిశ్చంద్రా రెడ్డి లతో కలిసి గర్భిణులు, పిల్లల సంరక్షణకు చేపడుతున్న చర్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వరద నీరు గోదావరి నదిలో ఉధృతంగా ప్రవహిస్తుందని తెలిపారు. పైన కురిసిన వర్షాల కారణంగా ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టు నుండి 3 లక్షల క్యూసెక్కుల వరద నీరు, కడెం ప్రాజెక్టు నుండి 50 వేల క్యూసెక్కుల వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి ఇన్ ఫ్లో పెరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో నదీ తీరం సమీపంలో ఉన్న మాతా శిశు ఆసుపత్రి నుండి గర్భిణులు, పిల్లలను ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రభుత్వ ఆసుపత్రి, ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించి వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రికవర్ అయిన వారిని వారి అభిప్రాయం మేరకు డిశ్చార్జ్ చేయడం, వేరే ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని, ప్రసవానికి సమీపంలో ఉన్న గర్భిణులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. 3, 4 రోజులలో వర్షం లేకపోతే నీరు తగ్గిపోతుందని, ప్రతి సంవత్సరం ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మాత శిశు ఆసుపత్రిలో 139 మంది గర్భిణీలు, పసిపిల్లలు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. జిల్లాలోని జన్నారం, దండేపల్లి, భీమిని, తాండూర్, కోటపల్లి మండలాలలో అధిక వర్షపాతం నమోదు అయిందని, ఆయా మండలాలలో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాసం కల్పించడం జరిగింది తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, నదుల వద్దకు ఎవరు వెళ్లకుండా భారీ కేడ్లు ఏర్పాటు చేసి బందోబస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళ భవన్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోతకు గురైన రహదారి

**మామడ, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో మండలంలోని కిషన్ రావు పెట్ గ్రామ పంచాయతీ పరిధిలోని శాంతినగర్ తండాలోని రహదారి కోతకు గురికావడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి వెళ్లాలంటే నీలాయిపేట నుంచి తిరిగి రావాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. దీంతో పొన్కల్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వర్ణనాతీతం. తాంద్ర గ్రామంలో వరద నీటి ప్రవాహానికి పలు పంటలు దెబ్బతిన్నాయి. ఆయా గ్రామాల్లోని వాగులు, చెరువులు వరద నీటికి నిండిపోవడంతో కళకళలాడుతున్నాయి. ఇలాగే భారీ వర్షాలు కురిస్తే చెరువులు తెగిపోయే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు వెళ్లవద్దని హెచ్చరించారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన నేతలు

**ఖానాపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతంలో బుధవారం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రభావిత ప్రాంతాలను గురువారం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం తదితరులు సందర్శించారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం వారు ఖానాపూర్ పట్టణంలోని వంతెన తెగిన రెంకోని వాగు, గోదావరి పరిసర ప్రాంతాలు, జెకె నగర్, హైటెక్ సిటీ, తదితర ప్రాంతాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. స్థానిక పోలీసుల సహకారంతో ప్రజలకు తగు సూచనలు చేసి, పశువుల కాపరులు, గొర్ల పెంపకందారులు, చేప వేటలకు వెళ్లే వారిని, నదులు వాగుల వద్దకు వెళ్లకూడదని, పాత ఇంటి నిర్మాణాల్లో, కూలిపోయే స్థితిలో ఉండే నివాస గృహాల్లో సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తమకు సమాచారం అందించాలని పోలీసులు, స్థానిక నాయకులు కోరారు. వారి వెంట



నాయకులు షబ్బీర్ పాష, సలీం ఖాన్, సంతోష్, శేషాద్రి, చింతపండు రవి, అడ్వకేట్ వెంకట్ మహేంద్ర, కిరణ్ కుమార్, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## భార్యాభర్తలను కాపాడిన పోలీసులు, ఫైర్ సిబ్బంది

**ఉట్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

ఏజెన్సీలో గురువారం తెల్లవారుజామున నుండి కుండపోత వర్షం కురుస్తుంది. ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ, జైనూర్, సిరికొండ, ఇతర మండలాల్లో వాగులు వంకలు పొంగి పొర్లాయి. ఉట్నూర్ మండలంలోని మత్తడిగూడ గ్రామం నుండి రాంపూర్ కి వెళ్లి వంతెన పై నుండి వరద ప్రవహించింది. మండలంలోని హస్నాపూర్ ఎస్టీ కాలనీలో వరద నీరు చేరింది. దీనితో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. లక్షటీ పెట్ గ్రామానికి దారిలో ఉన్న వంతెనపై వరద ప్రవహించడంతో అటు వెళ్ళే గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని ఎంకా గ్రామానికి చెందిన ప్రహ్లాద్, శకుంతల అను భార్యాభర్తలు ఇద్దరు వారి వ్యవసాయ చేనులో పంటలను చూసేందుకు వెళ్ళారు. ఆ సమయంలో నాగపూర్, ఎంకా వాగు ఉద్రిక్తంగా ప్రవహిస్తుంది. చేను చుట్టూ వరద చుట్టుముట్టడంతో కేకలు వేశారు. సమీప రైతులు వెంటనే పోలీసులకు, ఫైర్ స్టేషన్ సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న ఉట్నూర్ ఎస్సై ప్రవీణ్, పోలీస్ సిబ్బంది, ఫైర్ స్టేషన్ సిబ్బంది తాళ్లను కట్టి గంట సేపు శ్రమించి వారిని వాగు ఒడ్డుకు తీసుకవచ్చారు. పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



## ఉప్పొంగిన రెంకోని వాగు

**ఖానాపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాంతంలో బుధవారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పట్టణం ఆనుకుని ప్రవహిస్తున్న రెంకోని వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది. దీంతో వాగు పై ఉన్న వంతెన కొట్టుకుపోయి దాని అవతల ఉన్న హైటెక్ సిటీ కాలనీకి రాకపోకలు నిలిచిపోయాయి. ప్రవాహ ఉధృతి తీవ్రంగా ఉండటంతో ప్రజల అవసరార్థం తాత్కాలిక వంతెన పైపులతో నిర్మించగా గురువారం ఉదయం అది కొట్టుకుపోయింది. కాగా ఆ కాలనీలో మైనారిటీ సంక్షేమ పాఠశాల, కళాశాల ఉండడంతో ఆ పాఠశాలకు రాకపోకలు సాగించే ఉపాధ్యాయుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. బుధవారం మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ ఆధ్వర్యంలో వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటికీ, పై ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తాత్కాలిక వంతెన పూర్తిగా కొట్టుకు పోయింది.

## బోథ్ జడ్జిగా కుంభ సందీప్

**బోథ్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**



జిల్లాలో పలువురు న్యాయ మూర్తులను బదిలీ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే బోథ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీపై వచ్చిన నూతన న్యాయమూర్తి కుంభ సందీప్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ మౌనిక ఇంచార్జ్ జడ్జిగా వ్యవహరించారు. కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జడ్జి సందీప్‌కు అడ్వకేట్లు ఘనంగా స్వాగతం పలికారు.

## వరదల్లోనూ తోడేస్తున్నారు

### ఆపేదెవరు అడ్డుకునేదెవరు..

### వరదలు వచ్చిన రెబ్బెనలో ఆగని ఇసుక దందా

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పట్టపగలే ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఆ పక్క జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహి స్తున్నాయి. అధికారులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. మరోపక్క అక్రమార్కులు రెబ్బెన మండలం గోలేటి సమీపంలోని వాగులో ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం పట్టపగలే ఇసుక తోటి ట్రాక్టర్లతో తరలిస్తూ.. వాగు తీర ప్రాంతంలో ఉన్న రైతుల పొలాల్లో ఇసుక డంప్ చేసి వేకువజామున, రాత్రి వేళల్లో పట్టణ ప్రాంతాల్లో తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రెవెన్యూ, పోలీసులు అడపాదడపా పట్టుకుని కేసు నమోదు చేసిన.. ఏ మాత్రం బెదరకుండా ఇసుక రవాణా దందాను కొనసాగిస్తున్నారు. అధికారుల కనుసన్నల్లోనే దందా సాగుతోందని ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఓ పక్క భారీ వర్షం కురుస్తున్నా ఇసుకను తరలిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.





# ఎవరూ ఆందోళన చెందవద్దు

## జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్





**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి ఆయన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బోయవాడలో పర్యటించి, వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడారు. ఇండ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేస్తామని, వరద నీటిలో బియ్యం నానిపోవడంతో వారికి బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, విశ్వనాథ్‌పేట్, శాంతి నగర్ సమీపంలో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ప్రత్యేక అధికారి, భవిష్యత్తులో వరద సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అంతకుముందు అటవీ శాఖ అతిథి గృహంలో ప్రత్యేక అధికారి హరికిరణ్‌కు కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లాలో వర్షపాతం వివరాలు, వరద పరిస్థితులు, నష్ట నివారణకు తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్ ప్రత్యేక అధికారికి వివరించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఆదివాసీల నిరహార దీక్షకు

# తుడుందెబ్బ మద్దతు

**తాండూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గిరిజన గ్రామాల పరిధిలో హైలెవెల్ వంతెనలు, రోడ్ డ్యాంలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘం నాయకులు తాండూర్ తహసీల్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరహార దీక్ష గురువారం నాటికి తొమ్మిదో రోజుకు చేరుకున్నది. దీక్షలకు తుడుందెబ్బ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రాజ్ గోండ్ సమితి, గోండ్వాన పంచాయతీ రాయ్ సెంటర్, ఆదివాసీ మహిళ సంఘం నాయకులు, మహిళలు పాల్గొని మద్దతు తెలిపారు. నాయకులు మాట్లాడుతూ నర్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో రోడ్లు, వంతెనలు, అటవీ అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎక్కడ ఆదివాసీలు ఉంటే అక్కడే టైగర్ జోన్లు వస్తాయి. లేదా సింగరేణి ఓపెన్ కాస్ట్ మా వద్దే వస్తాయి. తమ గ్రామాలు మాత్రం అభివృద్ధికి దూరం ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కమిటీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అదివాసి నాయకులు మోతీరామ్, మడావి గుణవంత్ రావు, మహిళా జిల్లా అధ్యక్షురాలు కమల, నాయకులు నర్సింగరావు, తుడుందెబ్బ తాండూర్ మండల అధ్యక్షుడు బాబురావు, అర్జున్, మోతీరామ్, శంకరమ్మ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పుస్తక రచయితగా ఎదగడం హర్షణీయం



**నార్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలానికి చెందిన పెందోర్ దీపిక జాతీయస్థాయి పుస్తక రచయితగా ఎదగడం హర్షనీయమని ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు సంతోష్ అన్నారు. జాతీయస్థాయి పుస్తక రచయిత శిక్షణలో పాల్గొని గురువారం గ్రామానికి వచ్చిన దీపికకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపిక జాతీయస్థాయి పుస్తక రచనలు ఎంపిక కావడం ఆదివాసి సమాజానికి గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఆదివాసి యువతి యువకులు దీపికను ఆదర్శంగా తీసుకొని చదువులలో రాణించాలని కోరారు. ఉపాధ్యాయుడు సోనేరావు, శంకర్, యువకులు రవీందర్, నాగేందర్, జగన్నాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు

## వరద ప్రభావిత ప్రాంతాన్ని సందర్శించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
## రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చర్యలు



**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాల నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని హరి ఓం నగర్ ప్రాంతానికి వెళ్లే రోడ్డు. తగ్గిపోవడంతో సంఘటన స్థలాన్ని ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజలు అత్యవసర సమయంలో తప్ప బయటకు రాకూడదని సూచించారు. రోడ్డు కల్వర్టుల పైనుండి ప్రవహించే సందర్భంలో వాటిని దాటకుండా ఉండాలని,వేరే మార్గాలను ఉపయోగించి పట్టణానికి చేరు కోవాలని సూచించారు. ప్రజలు దాటకుండా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరుగుతుంద న్నారు. వరద ఉధృతి పూర్తి అయ్యేంతవరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మావల సీఐ కర్ర స్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ముసాయిదా ఓటరు

# జాబితా ప్రచురణ

**బెజ్జూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల పరిషత్ కార్యాలయం గ్రామపంచాయతీలలో గురువారం 22 గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను మరియు పోలింగ్ కేంద్రాల జాబితాలను నోటీసు బోర్డులపై ప్రదర్శించడం జరిగింది. రాష్ట్ర ఎన్నికల అధికారి మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మండలంలోని 22 గ్రామపంచాయతీల ముసాయిదా ఓటరు జాబితాను వార్డుల వారీగా మండల పరిషత్ కార్యాలయం గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నోటీసు బోర్డులపై సమాచారం కోసం ప్రదర్శించడం జరిగిందని మండల అభివృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు ఉన్నట్లయితే లిఖితపూర్వకంగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో తెలియజేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌరీ శంకర్ పంచాయతీ కార్యదర్శి వైకుంఠం కార్యాలయ సిబ్బంది ఓటర్లు పాల్గొన్నారు.

# కంటి ఆస్పత్రిలో పండ్ల పంపిణీ

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ జన్మదిన సందర్భంగా గురువారం రోగులకు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు ఎమ్మెల్యే ముథోల్ అభివృద్ధికి నిరంతరం కృషి చేయటం అభినందనీయం ని అన్నారు .ముథోల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటం లో ఎమ్మెల్యే కృషి మరవలేనిదన్నారు. మరో మూడు సంవత్సరాలో ముథోల్ మరింత అభివృద్ధి చెందుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీసర్పంచ్ అనిల్, మాజీ ఉపసర్పంచ్ మోహన్ యాదవ్, రిటైర్డ్ టీచర్ సాయన్న, నాయకులు రమేష్, జీవన్, మైత్రి సాయినాథ్ పాల్గొన్నారు.



# నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయం

**నార్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలాల్లోని వాగులు వంకలు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. బారిక్ రావు గూడ,దన్నుగూడ, మారుగూడ, కునికసా గ్రామ సమీపంలోని వాగులల్లో వరద ప్రవాహం ఉధృతంగా ఉప్పొంగింది. దీంతో ఆ గ్రామ ప్రజలు రెండు రోజులుగా బాహ్య ప్రపంచాన్ని దూరంగా ఉన్నారు. అత్యవసర సమయంలో కూడా బయటికి రాని పరిస్థితి నెలకొంది. వరద నీరు తగ్గేవరకు గ్రామ ప్రజలు బయటికి రాలేని దుస్థితి. కఖడ్కి, లోకారికే, అర్జుని, గుండాయి కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వరద తగ్గేవరకు వాహనాలు, ప్రయాణికులు నిరీక్షించాల్సి వచ్చింది. భారీ వర్షాలు కురుస్తుం డడంతో ఉమ్మడి మండలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయా శాఖల అధికారులు కోరారు. . వర్షాలతో సమస్యలు తలెత్తితే తక్షణమే అధికారుల దృష్టికి తేవాలని కోరారు. గురువారం వేకువ జామున నుంచి భారీ వర్షం కురిసింది.



# విద్యా ప్రమాణాలు పెంపొందించాలి

**విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు**
**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, నాణ్యత సమన్వయకర్తలతో కలిసి మండల విద్యాధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులతో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పాటించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి, మెనూ ప్రకారం పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో విద్యుత్, త్రాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరి గోడలు ఇతర పూర్తి సదుపాయాలు కల్పించాలని, ప్రతి విద్యార్థికి సరైన విద్యా వసతులు ఉండేలా పర్యవేక్షించాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత పాటించేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అవసరమైన క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయులకు అందించిన డైరీలో రోజువారీగా వివరాలతో నవీకరించాలని తెలిపారు. విద్యార్థుల ప్రగతి, ప్రతిభ ఆధారంగా పాఠశాలల పని తీరు అంచనా వేయవచ్చని తెలిపారు. మండల విద్యాధికారులు వారి పరిధిలోని పాఠశాలలను సందర్శించాలని, విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల సమయపాలన, పాఠశాల వ్యవస్థల నిర్వహణ అంశాలను



పర్యవేక్షించాలని తెలిపారు. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి నూతన విధానాలు, ప్రత్యేక పథకాలు అమలు చేయడం ద్వారా అభ్యసన సామర్థ్యాలను పెంపొందించవచ్చని తెలిపారు. వచ్చే కొద్ది నెలలలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల చదువు పట్ల మెరుగైన ఫలితాలు సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిండుకుండలా సదర్ మాట్

**మత్తడి దూకి గోదావరిలోకి ప్రవహిస్తున్న నీరు**
**హెచ్చరికలు జారీ చేసిన పోలీసులు**

ఖానాపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం మేడమ్ పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న సదర్ మాట్ పురాతన ఆనకట్ట వద్ద వరద నీరు ఉధృతి జోరుగా సాగుతుంది. దీంతో సదర్ మాట్ నిండుకుండలా దర్శనమిస్తుంది. బుధవారం నుంచి జోరుగా కురుస్తున్న వర్షాలకు పై ప్రాంతాల వరద సదర్ మాట్‌కు వచ్చి చేరగా నిండిన ఆనకట్ట.. పైనుంచి పొంగిపొర్లి గోదావరిలోకి నీరు ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో ఇది చూచేందుకు సందర్శకులు ఎగబడుతున్నారు. కాగా ఆనకట్టవైపు ప్రజలు రాకూడదని స్థానిక పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు.



# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

లక్సెట్టిపేట, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలకు పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే కళాశాలకు చెందిన ధ్యానిష్, అఖిల్ అనే విద్యార్థులు ఎంపికయ్యారని గురువారం ప్రిన్సిపాల్ మంగ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు ఆగస్టు 30, 31 తేదీల్లో మహబూబ్‌నగర్‌లో జరుగుతాయని తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ తిరుమల్, పీడీ, పీఈటీలు నాంపల్లి, రాజేశ్ పాల్గొన్నారు.



# ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ

**జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్**

ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ల జాబితా వార్డుల వారీగా ప్రచురించడం జరిగిందని, మండల కార్యాలయంలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రచురించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈ నెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు తెలియపరచాలని, ఈనెల 31వ తేదీ వరకు అభ్యంతరాలను పరిశీలించి సెప్టెంబర్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా నేపథ్యంలో ఈనెల 29వ తేదీన జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్, 30వ తేదీన మండల స్థాయిలో మండల పరిషత్ అభివృద్ధి



అధికారుల ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



**విజిలెన్స్ అధికారులు**

# ఆకస్మిక తనిఖీలు

లక్సెట్టిపేట, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) పట్టణంలోని ఫర్టిలైజర్ దుకాణాలను, జెండా వెంకటాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంను విజిలెన్స్ అధికారులు, ఏఓ శ్రీకాంత్‌తో కలిసి గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యూరియా నిల్వలను, రైతులకు, డీలర్స్ అందించిన బిల్స్, డీలర్స్ కి కంపెనీల నుంచి వచ్చిన స్టాక్స్, లైసెన్సులు అన్ని కలిగి ఉండాలని హెచ్చరించారు. ఈ తనిఖీ విజిలెన్స్ లో ఎస్సై శ్రీనివాస రావు,సిఐ ప్రశాంత్, ఏఇ సి.హెచ్ సురేష్, ఏవో శ్రీకాంత్, కానిస్టేబుల్ శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

# పరిశీలించి.. సూచనలు చేసి

రెబ్బెన, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) మండలంలోని ఎన్టీఆర్‌కాలనీలో వరద ముంపు ప్రాంతాన్ని గురువారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే పరిశీలించి అధికారులకు సూచనలు చేశా రు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పారిశుద్ధ్యం, అత్యవసర మరమ్మతు పనులను తక్షణమే చేపట్టాలని చెప్పారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం కాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రేనేజీల్లో పూడిక లేకుండా ముందస్తుగా చర్య లు చేపట్టాలన్నారు. వరద వచ్చే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వట్టివాగు డి కాల్వ పూడిక పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. అవసరమైన మరమ్మతులు ఎప్పటికప్పుడు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వినాయక విగ్రహాల వద్ద పూజలు చేశారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ సూర్యప్రకాష్, సిబ్బంది ఉన్నారు.



# వేలాల శివారులో పొంగిపొర్లుతున్న గోదావరి

జైపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం) ఎగువ నుండి వచ్చి చేరుతున్న వరద నీటితో మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల శివారులో గోదావరి నది పొంగిపొర్లుతుంది. బుధవారం రాత్రి నుండి మొదలైన వరద ఉధృతి గురువారం సాయంత్రం వరకు క్రమేపీ పెరుగుతూ వచ్చింది. గురువారం రాత్రి ఏకంగా గోదావరి వరద ఆర్‌అండ్‌బి రోడ్డు మీదికి వచ్చి చేరింది. కిష్టాపూర్ నుండి పౌనూరు వరకు గోదావరి తీర ప్రాంత పంట పొలాలను వరద ముంచెత్తింది. వరద ఉధృతి పెరుగుతూ నివాస గృహాలకు సమీపంగా వస్తుందని తెలిసి అధికారులు సంఘటన స్థలానిక చేరుకున్నారు. శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ స్థానిక తహసిల్దార్ వనజా రెడ్డి ఎంపీడీవో సత్యనారాయణ ఎస్సై శ్రీధర్ వరద ఉధృతిని పరిశీలించారు. తీర ప్రాంతాల వారు వరద ఉధృతిని గమనిస్తూ జాగ్రత్త పడాలని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న చెన్నూరు ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక ఘనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



స్థానిక స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగా ఉండాలని అవసరమైన సందర్భంలో జిల్లా కలెక్టర్ కు సమాచారం అందించాలని తీర ప్రాంత ప్రజలకు సూచన చేశారు.



## ఘట్టమనేని ఫ్యామిలీ నుండి హీరోయిన్

సూపర్ స్టార్ కృష్ణ కుమార్తె మంజుల సినీ రంగ ప్రవేశం వివాదమైన విషయం మనకు తెలిసిందే. కృష్ణ అభిమానులు మంజుల సినీ రంగ ప్రవేశాన్ని వ్యతిరేకించారు. ఇప్పుడు ఘట్టమనేని ఫ్యామిలీ నుండి మరో తరం యువతి హీరోయిన్ గా పరిచయం అవుతోంది. మహేష్ బాబు సోదరుడు రమేష్ బాబు కుమార్తె భారతి హీరోయిన్ గా తెరంగేట్రం చేస్తోంది. భారత్ కి బాబాయ్ మహేష్ బాబు సపోర్టు ఉందట. దర్శకుడు తేజ తన కుమారుడిని హీరోగా పరిచయం చేస్తూ రూపొందిస్తున్న సినిమాలో హీరోయిన్ గా ఘట్టమనేని భారతి నటిస్తోంది.

# చీరకట్టులో హీట్ పెంచిన అనన్య పాండే



సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకోవడానికి హీరోయిన్స్ పడుతున్న కష్టాలు మామూలుగా లేదు. అటు దర్శక నిర్మాతల కంట్లో పడాలి అంటే ఇక్కడ సోషల్ మీడియాలో పాపులారిటీ బాగుండాలి. అందుకే రోజుకొక గ్లామర్ ఫోటోషూట్ షేర్ చేస్తూ అభిమానులలో ఆసక్తి పెంచుతున్నారు. ఈ క్రమంలోనే కొత్త ఫాలోవర్స్ ను కూడా పెంచుకుంటున్నారని చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఇప్పుడు నిత్యం గ్లామర్ తో ఆకట్టుకుంటూ అలరించే ఈమె..తాజాగా చీరకట్టులో కనిపించి అందరిని అబ్బురపరిచింది విజయ్ దేవరకొండ హీరోయిన్ అనన్య పాండే.సినీ బ్యాక్‌గ్రౌండ్ నుండి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ కూడా ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడింది. తన ఉనికిని చాటుకోవడానికి గట్టి ప్రయత్నాలు చేస్తోంది. అలా నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈమె తాజాగా చీరకట్టులో కనిపించి అందరిని ఆశ్చర్యపరిచింది. గ్రీన్ కలర్ చీర కట్టుకొని తన అందంతో మరింత మెస్మరైజ్ చేసింది. ప్లెయిన్ గ్రీన్ కలర్ చీరకు హెవీ ఎంబ్రాయిడరీ లేస్ కలిగిన చీరను ఆమె ధరించింది. దీనికి కాంబినేషన్లో హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన బ్లౌజ్ ని చాలా యూనిక్ గా డిజైన్ చేయించి ధరించింది అనన్య పాండే. తను చీర కట్టుకు మరింత లుక్ ఇచ్చేలా.. జుట్టును ముడిపెట్టి పువ్వులు పెట్టి చాలా సాంప్రదాయంగా కనిపించింది. చీర కట్టులో కూడా అటు సాంప్రదాయంగా కనిపిస్తూనే ఇటు అందాలు వలకబోస్తూ హీట్ పెంచింది అనన్య పాండే. ప్రస్తుతం అనన్య పాండే షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి. అనన్య పాండే కెరియర్ విషయానికి వస్తే.. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 అనే సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె పతి పత్నీ ఔర్ వో సినిమాలో కూడా నటించింది. ఆ తర్వాత వరుసగా బాలీవుడ్ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన ఈమె.. తొలిసారి విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ఇందులో తన నటనతో మెప్పించింది కానీ పిసినిమా డిజాస్టర్ కావడంతో ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. దాంతో బాలీవుడ్ కే పరిమితమైన ఈమె.. అక్కడే పలు చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. సినిమా రంగంలోనే కాదు టీవీ రంగంలో కూడా తనకంటూ ఒక గుర్తింపు అందుకుంది అనన్య పాండే. మ్యూజిక్ వీడియోలలో కూడా పనిచేసింది. అనన్య పాండే అందుకున్న అవార్డుల విషయానికి వస్తే.. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ టు సినిమాతో 26వ స్క్రీన్ అవార్డులలో భాగంగా ఉత్తమ మహిళా అరంగేట్రం చిత్రానికి నామినేట్ కాగా.. ఫ్రెష్ ఫేస్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకుంది. ఆ తర్వాత అదే చిత్రానికి 65వ ఫిలింఫేర్ అవార్డు లో భాగంగా ఉత్తమ మహిళా అరంగేట్రం అవార్డు సొంతం చేసుకుంది. జీ సినీ అవార్డులతో పాటు చాలా అవార్డులు ఈమెను వరించాయి. ఇక ఈమె ఎవరో కాదు ప్రముఖ హిందీ సినిమా నటుడు చుంకీ పాండే కూతురు.



## కల్కి+ఖలేజా= మిరాయ్..

యువ నటుడు తేజ సజ్జా, దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని కాంబోలో మిరాయ్ చిత్రం రాబోతున్న విషయం తెలిసిందే. ఇందులో మంచు మనోజ్ విలన్‌గా కనిపించనున్నారు. అయితే సెప్టెంబర్ 12న సినిమా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో మూవీ టీం ట్రైలర్‌ను రిలీజ్ చేసింది. 2 నిమిషాల 58 సెకన్లు ఉన్న ఈ ట్రైలర్ అయితే అదిరిపోయింది. ఈ మూవీలో రితికా నాయక్ హీరోయిన్‌గా కనిపించగా, శ్రియ, జగపతి బాబు ముఖ్య పాత్రల్లో కనిపించారు. వీరి పాత్రలకు ప్రాధాన్యత ఉన్నట్లు ట్రైలర్‌లో చూస్తే అర్థం అవుతోంది. సినిమాలోని డైలాగ్‌లు, వీఎఫ్ఎక్స్ అన్ని కూడా సూపర్‌గా ఉన్నాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.సినిమా స్టోరీ కూడా కొత్తగా ఉన్నట్లు అనిపిస్తుందని సోషల్ మీడియా ద్వారా నెటిజన్లు తెలిపారు. కాకపోతే మిరాయ్ మూవీ ట్రైలర్ చూస్తే కల్కి, ఖలేజా వంటి సినిమాలు చూసినట్లు అనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు. ఎందుకంటే ఈ ట్రైలర్‌లో తేజ సజ్జా తనకి తెలియని ప్రపంచం తనని నమ్ముతుందని అంటాడు. అప్పుడే సరిగ్గా సాయం కోసం చూస్తున్న కొందరు ప్రజలు తేజ సజ్జాను చూస్తూ నేలపై కూర్చుంటారు. ఇదే సన్నివేశం ఖలేజాలో కూడా ఉంటుంది. హీరో మహేష్ బాబు దేవుడని అతన్ని చూసి ప్రజలంతా దండాలు పెట్టుకుంటారు. మిరాయ్ ట్రైలర్‌లో ఈ సీన్ చూస్తే ఖలేజా మూవీ గుర్తు వస్తుందని కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఇందులో వీఎఫ్ఎక్స్ టాప్‌గా ఉందని సోషల్ మీడియాలో నెటిజన్లు ట్వీట్స్ చేస్తున్నారు. ఈ సినిమా బాక్సాఫీసు దగ్గర కోట్లు కొల్లగొట్టడంతో పాటు అద్భుతాలు చేస్తుందని అంటున్నారు. సినిమా వీఎఫ్ఎక్స్ ఏఐ కాదని, రియల్ అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరి మీకు ఈ ట్రైలర్ ఏమనిపించిందో కామెంట్ చేయండి.



## ముస్లిం వ్యక్తితో నటి నివేతా పేతురాజ్ పెళ్లి..

నటి నివేతా పేతురాజ్ త్వరలో పెళ్లి పీటలెక్కనుంది. బిజినెస్ మెన్ రాజ్ హిత్ ఇబ్రాన్ ను ఆమె పెళ్లాడనుంది. నివేతా పేతురాజ్ నిన్న రాత్రి తన ప్రియుడితో ఉన్న ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఈ ఫోటోలు లో వైరల్ గా మారాయి.ఈ ఏడాదిలోనే వీరిద్దరి పెళ్లి జరుగుతుందని సమాచారం. త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది. ఈ పెళ్లి కేవలం కుటుంబ సభ్యులు. సన్నిహితుల మధ్య చాలా గోప్యంగా జరగనుందని తెలుస్తోంది. మధురైలో పుట్టి పెరిగిన నివేతా పేతురాజ్ కొన్ని సంవత్సరాల క్రితం తన కుటుంబంతో కలిసి దుబాయ్‌లో స్థిరపడ్డారు. నివేదా పేతురాజ్ కు కార్ రేసింగ్ పై కూడా ఆసక్తి ఉండేది. ఈ సందర్భంలో ఆమెకు ఇబ్రాన్ తో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. నివేతా పెతురాజ్ 2016లో విడుదలైన 'ఊరందు కూతు' సినిమాతో తమిళ సినిమాలో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. నవంబర్ 30, 1991న జన్మించిన నివేతా పెతురాజ్ వయసు 34 సంవత్సరాలు. ఉదయనిధి స్టాలిన్‌తో కలిసి 'ఎమ్మానాస్ తంగం' చిత్రంలో తన పాత్ర ద్వారా ఆమె బాగా గుర్తింపు పొందింది. రవి మోహన్‌తో కలిసి 'టిక్ టిక్ టిక్', విజయ్ ఆంటోనీతో కలిసి 'తిమిరు పుటిచవన్', విజయ్ సేతుపతితో కలిసి 'సంగతమిజ్', ప్రభుదేవాతో కలిసి 'పొన్మాణికవేల్' వంటి తమిళ చిత్రాల్లో నటించింది. నివేదా పేతురాజ్ మెంటల్ మదిలో సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తరువాత చిత్రలహరి, బ్రోచేవారెవరు రా, రెడ్, పాగల్‌విరాట పర్వం, అలా వైకుంఠపురములో వంటి చిత్రాలలో కూడా కనిపించింది. వెబ్ సిరీస్‌లో కూడా నటించింది. గత సంవత్సరం విడుదలైన 'బారు' అనే వెబ్ సిరీస్ తర్వాత ఆమె ఏ పెద్ద చిత్రాలకు కమిట్ కాలేదు. నివేత చివరిసారిగా తెలుగులో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన దాస్ కా ధమ్కీ చిత్రంలో కనిపించింది. కాగా రాజ్‌హిత్ హాస్పిటాలిటీ పరిశ్రమలో పనిచేస్తూ దుబాయ్‌లో స్థిరపడ్డాడు.

# 100 కాల్‌తో ఐదుగురిని కాపాడిన సోన్ పోలీసులు

**సోన్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

వరదల్లో చిక్కుకున్నామని తక్షణం ఆదుకోవాలని సోన్ మండలంలోని మాదాపూర్ శివారులో ఉన్న ఐదుగురు పోలీస్ శాఖ 100 డయల్ కాల్ చేయడంతో వారిని పోలీసులు రక్షించారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సోన్ మండలం మాదాపూర్ శివారులోని ఒక మామిడి తోటలో పని చేసే కుటుంబం రాత్రి కురిసిన భారీ వర్షంతో వ్యవసాయ క్షేత్రంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. కొద్ది గంటల్లోనే వరదనీరు వేగంగా పెరగడంతో ఐదుగురు వ్యక్తులు, 15 పశువులు అందులోనే చిక్కుకున్నారు. ఈ విషయం ఉదయాన్నే డయల్ 100 ద్వారా తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆదేశాల మేరకు, సోన్ ఎస్ఐ గోపీ తన సిబ్బంది, రెస్క్యూ బృందం సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్నారు. అతి కొద్ది సమయంలోనే పోలీసులు రక్షణ చర్యలు చేపట్టి ముగ్గురు పెద్దలను, ఇద్దరు చిన్నారులను కాపాడి సురక్షిత ప్రదేశానికి తరలించారు. అదే విధంగా 15 పశువులను కూడా కాపాడారు. ఈ ఆపరేషన్‌లో సోన్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ రెడ్డి, ఎస్ఐ గోపీ, పోలీసు సిబ్బంది ఉన్నారు.

పోలీసు సిబ్బందిని అభినందించిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల





## వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పర్యటన

**ఖానాపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోగా సమాచార సేకరణకు గురువారం స్థానిక మండల అధికారులు గ్రామాల్లో పర్యటించారు. మండలంలోని బాదనకుర్తి, తర్లపాడు, అడవి సారంగాపూర్, మేడమ్ పెల్లి, పాత తర్లపాడు, జిల్లేడు కుంట, గ్రామాల్లో రహదారి పైపులైన్లు కొట్టుకుపోయినట్లు గుర్తించారు. వెంటనే మరమ్మతులు చేపించేందుకుచర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ బృందంలో మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తాసిల్దార్ సుజాత రెడ్డి, ఎంపీడీవో సిహెచ్ రత్నాకర్ రావు, పంచాయతీ కార్యదర్శులుఉన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన డీఈవో



**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు గురువారం తనిఖీ నిర్వహించారు. భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిబ్బంది పాఠశాల విడిచి వెళ్ళవద్దని ప్రమాదకరంగా భవనాలు ఉంటే పక్క భవనాలకు పిల్లలను మార్చాలని సూచించారు. పిల్లలకు వేడివేడి ఆహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కడెం 10 గేట్ల ద్వారా నీటి విడుదల



**కడెం, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

కడెం ప్రాజెక్టులోని 10 గేట్లను ఎత్తి దిగువకు భారీగా నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 700 అడుగులు కాగా, గురువారం రాత్రి 7 గంటలకు నీటిమట్టం 695.97 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుండి 70,872 క్యూసెక్కుల వరద నీరు వస్తుండటంతో, ఎడమ కాల్వకు 198, మిషన్ భగీరథకు 9, 10 గేట్లు ఎత్తి మొత్తం 99,470 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం ముథోల్ మండల బిజెపి అధ్యక్షుడు పోతన్న ఆధ్వర్యంలో నాయకులు, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సతీష్ రెడ్డి, శ్రీనివాస్, గంగాధర్, అంబర్ సింగ్ పాల్గొన్నారు.



## రైతాంగాన్ని ఆదుకోవాలి

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**సోన్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

వరద బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డిడిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా సోన్ మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను, కూచన్‌పల్లి రోడ్డుతో పాటు, ముంపుకు గురైన పంట పొలాలు పరిశీలించారు. అనంతరం మాదాపూర్ బ్రిడ్జిను పరిశీలించి వరదనీటి ఉధృతికి గ్రామంలో ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ ఉమ్మడి నిర్మల్ మండల పరిషత్ అధ్యక్షులు వి సత్యనారాయణ గౌడ్, మేడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నాయకులు సరికెల గంగన్న, హరీష్ రెడ్డి, అయిండ్ల భూపాల్ రెడ్డి, బీజేపీ మండల నాయకులు కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్ట పోయిన రైతుల వివరాలు నమోదు చేయాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

భారీ వర్షాల కారణంగా జిల్లాలో పంటలు నష్ట పోయిన రైతుల వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన కలెక్టర్ చాంబర్ నుంచి మండలాల వ్యవసాయాధికారులు, ఏఈవోలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు కోల్పోయారని అన్నారు. మండలాల్లో ప్రతి భారీగార్షాలు కురిశాయని తెలిపారు. ఏఓలు, ఏఈఓలు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు నష్ట పోయిన రైతుల వివరాలు సేకరించాలన్నారు. అర్హులైన ప్రతి రైతు పేరు జాబితాలో ఉండాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో అనర్హుల పేర్లు జాబితాలో ఉండకూడదని సూచించారు. నివేదికలు ప్రభుత్వానికి అందజేస్తామని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.





## కొలువుదీరిన గణనాథులు

### మండపాల్లో భక్తుల ప్రత్యేక పూజలు

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకోనున్న గణనాథులు జిల్లా వ్యాప్తంగా బుధవారం కొలువుదీరారు. భాజాభజంత్రీలు, మంగళహారతుల మధ్య ఎక్కడికక్కడ గ్రామాలు, పట్టణాలు తేడా లేకుండా వినాయక విగ్రహాల ప్రతిష్టాసన జరిగాయి. కొలువుదీరిన గణనాథులకు జిల్లా వ్యాప్తంగా ప్రముఖులు పూజలు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లే రోడ్డులో సంఘ సేవ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ వినాయకుడ్ని ప్రతిష్టాపించారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఇంట్లో వినాయకుడిని ప్రతిష్టాపించి కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వమించారు. వన్‌నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్, బీజేపీ నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు పలు గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యావరణ పరిరక్ష కోసం కృషి చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్, మున్నూరు కాపు సంఘం, పద్మశాలి సేవా సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో వేర్వేరుగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.

**కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో గణేష్ చవితి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు తన నివాసంలో పూజలు చేశారు. అలాగే సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వివిధ కూడళ్లలో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద పూజలు నిర్వహించారు. పట్టణంలో ఉదయం నుంచి వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా ఆధ్వర్యంలో మట్టివినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.

**బెజ్జూరు :** మండలంలోని అన్ని గ్రామాల్లో గణనాథులు కొలువు తీరారు. భాజాభజంత్రీల మధ్య వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపాలను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు.

**దహెగాం :** గ్రామాల్లో ఆలయాల్లో, ప్రధాన కూడళ్లలో గణనాథులను భాజాభజంత్రీల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. పలు మండపాల వద్ద నిత్య అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## వరద బాధితులకు సేవా సమితి చేయూత




**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో నిన్నటి నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల వార్డు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఏ సహాయం కావాలన్నా అయ్యప్ప సేవా సమితి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచిత సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. గురువారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలకు ఆహార పొట్లాలు, నీళ్ల పొట్లాలు అందించడం జరిగిందన్నారు. అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు బల్ల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కనపర్తి విగ్నేష్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రెస్క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదలతో ఇండల్లోకి నీరు చేరి వంట చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్న వారికి పాలు, టిఫిన్స్, అందించేందుకు అయ్యప్ప సేవా సమితి అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలు ఏమైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే 9989241117, 9666281117, 9951252949 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సాయినాథ్ సాదం ఆనంద్ పూదరి జనార్దన్ యువరాజ్ గజేందర్ రాజు తదితరులున్నారు.

# జన జీవనంపై జల ఖడ్గం

- విరుచుకుపడిన వాన.. ముంచెత్తిన వరద
- రికార్డు వర్షాలతో అల్లకల్లోలం
- నిర్మల్ జిల్లాలో 33 సెంటిమీటర్లు
- జల విలయంతో నిర్మల్ విలవిల..
- జల దిగ్బంధంలో పల్లెలు, కాలనీలు, ఇండ్లలోకి నీళ్లు
- చెరువులకు గండ్లు.. నీటమునిగిన పంట పొలాలు
- సహాయ చర్యలపై సమీక్షించిన మంత్రి జూపల్లి
- మరో 24 గంటలు భారీ వర్షాలు.. రెడ్ అలర్ట్ జారీ
- నేడు విద్యాసంస్థలకు సెలవు
- పోటెత్తిన వరద.. ఉప్పొంగిన వాగులు, చెరువులు
- చెరువులకు గండ్లు.. నీట మునిగిన పంటలు



**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాలో బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు కురిసిన భారీ వర్షం జిల్లాను అతలాకుతలం చేసింది. నాలుగు గంటల్లోనే 332 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో నిర్మల్ పట్టణం లోని జివిఎన్ఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీ మంచిర్యాల చౌరస్తా సోఫీ నగర్ నీట మునగడంతో ప్రజలు రాత్రివేళ బిక్కుబిక్కుమం టూ కాలం గడిపారు. బైంసా మండలంలోని గుండెగా తానూరు మండలంలోని జరి గ్రామంలో వర్షపు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. జిల్లాలో పెంబి దస్తురాబాద్ కడెం ఖానాపూర్‌లో 72 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా కుంటాల సారంగాపూర్ మామిడా దిల్వార్పూర్ మం డలంలో 52 మిల్లీమీటర్లు మిగతా మండలాల్లో 40 మిల్లీమీటర్లకు పైగా వర్షాపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల 35 ఆర్‌ఎంబి రోడ్లు తెగిపోగా 24 పంచాయతీ రోడ్లు కొట్టుకపోయినట్టు అధికారులు తెలిపారు. 10 ఇండ్లు దెబ్బతిన్నాయి. నదులు వాగులు చెరువుల కింద వరదలు ఏర్పడి 2000 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వరదల్లో చిక్కుకున్న 50 మందిని కాపాడినట్టు అధికారులు తెలిపారు. గోదావరి వరదలు చిక్కిన ముగ్గురిని కలెక్టర్,



ఎస్పీ స్వయంగా రక్షించి చర్యలు చేపట్టారు. హైదరాబాద్ నిర్మల్ ఆర్టీసీ బస్సులను ఖానాపూర్ జగిత్యాల్ కరీంనగర్ మీదుగా అధికారులు మళ్లించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు 24 గంటలు రాత్రంతా జాగరణ చేసి వారికి కావలసిన అన్ని రకాల సహాయక చర్యలను చేపట్టారు. కుంటాల లోకేశ్వరం పెంబి సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు చెరువులు నిండుకోవడంతో మత్తడి పోస్తున్నాయి. ఈ సహాయక చర్యలు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బైంసా నిర్మల్ ఏఎస్పీలు రాకేష్ మీనా రాజేష్ కుమార్ భైంసా సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్ రెవిన్యూ పోలీస్ సిబ్బంది పాలుపంచుకున్నారు.

**ప్రత్యేక అధికారి పర్యటన...**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెంద నవసరం లేదని జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్ స్పష్టం చేశారు. గురువారం రాత్రి ఆయన కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పట్టణంలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా పట్టణంలోని బోయవాడలో పర్యటించి, వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలతో మాట్లాడారు.

**ఇండ్లలోకి చేరిన వదరద నీరు...**

ఇండ్లలోకి నీరు చేరిన కుటుంబాలకు తక్షణ సహాయం అందజేస్తామని, వరద నీటిలో బియ్యం నానిపోవడంతో వారికి



బియ్యం పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కాలనీలో పరిశుభ్రత కార్యక్రమా లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌర స్తా, విశ్వనాథ్‌పేట్, శాంతినగర్ సమీపంలో దెబ్బతిన్న రహదారులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడిన ప్రత్యేక అధికారి, భవిష్యత్తులో వరద సమస్యలు రాకుండా శాశ్వత చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

**ప్రభుత్వం అండగా ఉంటుంది: మాజీ మంత్రి ఇంద్రకరణ్**

జిల్లావ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరదల వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం వర్షం కురుస్తున్న లెక్కచేయకుండా నిర్మల్ పట్టణతో పాటు సారంగాపూర్ దిల్వార్పూర్ లక్మచందా తదితర మండలాల్లో వర్షం వల్ల దెబ్బతిన పంటలను రోడ్లను పరిశీలించి ప్రభుత్వానికి జరిగిన నష్టాన్ని వివరించడం జరిగిందని తెలిపారు. త్వరలో అధికారులు నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించిన తర్వాత వారికి ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.











# స్తంభించిన జన జీవనం

- జిల్లాలో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు
- వరదల పరిస్థితిపై కలెక్టర్‌తో మంత్రి జూపల్లి ఆరా..
- వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎస్పీ మహాజన్, ఎమ్మెల్యేలు, ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరిచరణ్

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో మళ్లీ భారీ వర్షాలు అటు ప్రజలను ఇటు అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది. బుధవారం నుండి ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో వరద ఉధృతి పెరిగి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పలు కాలనీ లోని లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా జిల్లాలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరద ఉధృతితో పలు వాగు లు ఉగ్రరూపాన్ని దాల్చడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు వర్షాలపై ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో వీడియో కాల్ మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అటు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలులోతట్టు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పర్యటించారు. ఓం బిర్లా కాలనీలో ఉధృతికి కోతకు గురైన రోడ్డును పరిశీలించి, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా జైనథ్ మండలంలో 110.0మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. దీంతో ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉట్నూర్ మండలం లోని ఎంక కాలనీ సమీపంలోని వాగు ఉధృతిగా ప్రవహించడంతో వ్యవసాయ పనులకు వెళ్లిన దంపతులు ప్రహల్లాద్, శకుంతల వాగుకు అటువైపుగా చిక్కుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘట న స్థలానికి చేరుకొని తాడు సహాయంతో దంపతులనుసురక్షితంగా వాగు దాటించారు. అలాగే ఉట్నూర్ మండలంలోని లక్షెట్టి పేట్ వాగు వంతెనపై నుంచి వరద నీరు ఉద్ధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అటువైపుగా వెళ్లే లక్షేట్ పెట్, చిన్నూగూడ, కామయి పెట్, బొప్పరి కుంట, మత్తడి గూడ, పాట గూడ, రాజులగూడ, వంక తుమ్మ, రాజాం పెట్ గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా తలమడుగు మండలంలోని దేవాపూర్ వాగు వంతెనపై నుంచి వరద





పొంగి ప్రవహిస్తోంది. గ్రామానికి చెందిన కొందరు పంట చేసుకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులో నుంచి గ్రామస్థులు వాగు దాటి వెళ్లారు. ఒక వైపు పోలీసులు, కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నా కొందరు ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా మండలంలోని ఖోడద్ గ్రామంలో భారీ వర్షాలకు ఇళ్లలోకి వరద నీరు చేరాయి. దింతో గ్రామస్తులు అంతర్ రాష్ట్ర రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో తీవ్ర ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. ఎస్.ఐ రాధిక ఘటన స్థలానికి చేరుకొని ప్రజలతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఉమ్మడి జైనథ్ మండలంలోని తర్నం వాగపై ఉన్న లోలేవల్ వంతెనపై వరదనీరు ఉప్పొంగి ప్రవహించడంతో జైనథ్, బేలా మండలాలతో పాటు మహారాష్ట్ర వాసులకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తర్నం వాగు ఉధృతిని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పరిశీలించారు. వరద ఉధృతికిలో లెవెల్ వం తెనపై చిక్కుకుని ప్రాణాలతో బయటపడ్డ లారీ డ్రైవర్‌తో ఎమ్మెల్యే పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బోథ్ నియోజకవర్గంలో సైతం గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపధ్యంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ విస్తృతంగా పర్యటించారు. నేరెడిగొండ మండలంలోని వాంకిడి వాగులను, చెక్ డ్యాంలను బోథ్ పరిశీలించారు. అత్యంత భారీ వర్షాల కారణంగా నియోజకవర్గ ప్రజలెవరు బయటకు రావొద్దని, వాగు వంకలకై ఎవరు వెళ్ళొద్దని అత్యవసరమైతే తప్ప బయట వెళ్ళొద్దని సూచించారు. సాత్నాల ప్రాజెక్ట్, మత్తడి వాగు ప్రాజెక్టుకు వరద ఉధృతి పోటెత్తింది. దీంతో అధికారులు సాత్నాల ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తి, మత్తడి వాగు ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేశారు.

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో...**

వరద పరిస్థితులలో ప్రజల సంరక్షణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం కెరమెరి మండలం మెటపిప్రి, సంగవి గ్రామాలను సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రజల సంరక్షణ కొరకు చర్యలు చేపడుతున్నామని కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 8500844365 నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సహాయం, సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు.

**ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత...**

జిల్లా వ్యాప్తంగా రెండు రోజులపాటు ఎడతెరిపిలేని వానలతో ప్రాజెక్టుల్లోకి భారీగా వరద నీరు చేరడంతో అధికారులు గేట్లను ఎత్తి నీటిని దిగువకువదులుతున్నారు.




# ఓరియంట్ ఎన్నికల టెన్షన్

**నేడు దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలు**
**పది ఓట్ల మెజార్టీ లేకుంటే ఫలితాలు బ్రేక్..!**
**దేవాపూర్‌లో 150 మంది పోలీసుల మోహరింపు**



**కాసిపేట, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలు శుక్రవారం ఉండగా ఎన్నికల నేపథ్యంలో దేవాపూర్‌లో భారీగా పోలీసులను మోహరించారు. బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది చేరుకొని పోలీస్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన యూనియన్లు రెండింటి మధ్య తీవ్ర పోటీ నేపథ్యంలో ఇటీవల ఘర్షణలు జరిగిన క్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 150 మంది పోలీసులను రంగంలోకి దింపి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. కంపెనీ ఆవరణలతో పాటు దేవాపూర్‌కు వచ్చి పోయే రహదార్ల వెంట సైతం పోలీసులను మోహరించారు. ఆగస్టు 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్, పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుంది. మొత్తం 266 ఓట్లు ఉన్నారు. దీనిలో 257 మంది నేరుగా ఓట్లు వేయనుండగా 9 మంది సీల్డ్ కవర్ ఓటింగ్ వేయనున్నారు. ముందుగా 266 మంది ఓట్లు కాగా ట్రైనీలని అభ్యంతరాలు రావడంతో కార్మిక శాఖ 9 మందిని తొలగించి 257 మంది ఓట్లను చేశారు. తొలగించిన వారు తమకు ఓటు హక్కు ఉందని అభ్యంతరం వ్యక్తం చేయడంతో దీనిపై కార్మిక శాఖ అధికారులు ఎన్నికలు వాయిదా వేశారు. దీనిపై యూనియన్ నాయకులు కోర్టును ఆశ్రయించడంతో పలు సూచనలు చేస్తూ ఎన్నికలు నిర్వహించి 9 మందికి సీల్డ్ కవర్ ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది.

**పది ఓట్ల మెజార్టీ లేకుంటే ఫలితాలు బ్రేక్..!**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో ఆగస్టు 29న ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలు జరగనున్నాయి. అయితే అభ్యర్థులకు పది ఓట్ల మెజార్టీ లేకపోతే ఎన్నికల ఫలితాలకు బ్రేక్ పడే అవకాశం ఉంది. ఆగస్టు 29న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్, పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుంది. మొత్తం 266 ఓట్లు ఉన్నారు. దీనిలో 257 మంది నేరుగా ఓట్లు వేయనుండగా 9 మంది సీల్డ్ కవర్ ఓటింగ్ వేయనున్నారు. ముందుగా 266 మంది ఓట్లు కాగా ట్రైనీలని అభ్యంతరాలు రావడంతో కార్మిక శాఖ 9 మందిని తొలగించి 257 మంది ఓట్లను ఫైనల్ చేశారు. తొలగించిన వారు తమకు ఓటు హక్కు ఉందని అభ్యంతరం వ్యక్తం చేయడంతో దీనిపై కార్మిక శాఖ అధికారులు ఎన్నికలు వాయిదా వేశారు. దీనిపై యూనియన్ నాయకులు కోర్టును ఆశ్రయించడంతో పలు సూచనలు చేస్తూ ఎన్నికలు నిర్వహించి 9 మందికి సీల్డ్ కవర్ ఓటింగ్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని సూచించింది.

ఈ మేరకు కార్మిక శాఖ అధికారులు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. 257 మంది ఓట్లు నేరుగా వేయనున్నారు. 9 మంది సీల్డ్ కవర్ ద్వారా ఓటు వేయనున్నారు. పోలింగ్ అనంతరం 257 మంది ఓట్లను మాత్రమే లెక్కిస్తారు. ఒక ఓటు మెజార్టీ వచ్చినా ఇక్కడ గెలుపు డిక్లేర్ కాదు. సీల్డ్ కవర్ ఓట్ల కారణంగా మెజార్టీ పది ఓట్లు ఉంటనే శుక్రవారం ఫలితాలు తేలనున్నాయి. పది లోపు మెజార్టీ ఉన్నా గెలుపు ఫైనల్ కాదు. ఈ 9 మంది ఓట్ల లెక్కింపు చేస్తేనే ఫలితాలు తేలనుండడంతో అప్పటి వరకు ఫలితాలకు బ్రేక్ పడుతుంది. కనీసం 138 ఓట్లు వస్తేనే పూర్తి మెజార్టీ వచ్చి గెలుపు సాధ్యమవుతుంది. సీల్డ్ కవర్ ఓట్లు కావడంతో తొమ్మిది మంది ఓట్లు కోర్టు ఆదేశాల అనంతరమే లెక్కించనున్నారు. తొమ్మిది మందికి పూర్తి స్థాయిలో ఓటు హక్కు ఉంటుందా లేదా అని విచారణ అనంతరం ఫైనల్ చేసి అప్పుడు ఫలితాలు ప్రకటిస్తారు. అప్పటి వరకు ఫలితాలు బ్రేక్ పడనున్నాయి. పది ఓట్ల మెజార్టీ వస్తానే ఫలితాలు తేలనున్నాయి. ఈ తొమ్మిది మంది ఓట్లను పోల్చుకుంటే మెజార్టీ పది కన్నా ఎక్కువ ఓట్లు వస్తేనే ఫలితాలు ప్రకటిస్తారు. లేకుంటే ఎన్నికల ఫలితాల కోసం వేచి చూడాల్సిందే.

# తెలంగాణ హెలికాప్టర్లు బీహార్‌కు పంపిన కాంగ్రెస్ సర్కార్





**-రేవంత్ రెడ్డి పాలనలో ఆంధ్ర ప్రాంతానికే లాభం**
**-దిందా రైతుల కష్టాలకు ఎమ్మెల్యే పాల్వాయి కారణం**
**-స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం పక్కా**
**-బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్**

**బెజ్జూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
కామారెడ్డి,సిరిసిల్ల, మెదక్ జిల్లాల్లో వరదల్లో చిక్కుకొని, రైతులు యువకులు ప్రాణాపాయ స్థితిలో ఉంటే,హెలికాప్టర్ల సాయంతో వారిని కాపాడకుండా,తెలంగాణ రాష్ట్రానికి చెందిన హెలికాప్టర్లను బీహార్ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకున్నదని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. వరదల్లో చిక్కుకున్న ప్రజలను పరామర్శించడానికి బీఆర్ఎస్ నాయకులు కేటిఆర్, హరీష్ రావు వెళితే,రాష్ట్ర ముఖ్యమంత్రి 2036 ఒలింపిక్స్ ఆటల నిర్వహణ కోసం,42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల్లో గెలవడానికి సమీక్షలు నిర్వహిస్తున్నారని, ప్రజల ప్రాణాల కంటే ఎన్నికలే ముఖ్యమా? అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఈ రోజు సిర్పూర్ నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలంలో స్థానిక సంస్థల నేపథ్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో భాగంగా, సులుగుపల్లి నుండి బెజ్జూర్ వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ,రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రయోజనాలు,ఆంధ్రోళ్లకు తాకట్టు పెట్టారని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ నీళ్లు ఆంధ్రకు తరలిస్తున్నారని, కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకం, ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల పేరుతో ఆంధ్ర కాంట్రాక్టర్లు సిఎం రమేష్ వంటి వారికి కట్టబెడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు సొంత నియోజకవర్గంలో కూడా ముఖ్యమంత్రి ప్రారంభించలేదన్నారు. విద్యార్థులు స్కాలర్ షిప్స్ ఇవ్వకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, రైతులు యూరియ కోసం ప్రభుత్వ ఆఫీసుల ముందు బారులు తీరుతున్నారన్నారు. బెజ్జూర్ మండలంలో ఒక మహిళ యూరియ కోసం వచ్చి స్పృహ తప్పిపడిపోయారని గుర్తుచేశారు. సిర్పూర్ లోని దిందా రైతులు హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దిందా రైతుల కష్టాలకు స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబే కారణమన్నారు. అసెంబ్లీ వేదికగా సిర్పూర్ ప్రజలు 600 టేకు చెట్లు నరికారని,అటవీ అధికారులు ఏం చేస్తున్నారని నిలదీయడం వల్లనే,అటవీ అధికారులు పోడు వ్యవసాయం ఆపేశారని స్పష్టం చేశారు. సిర్పూర్‌లో ఎన్ని కష్టాలు ఉన్నా ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదన్నారు. అటవీ శాఖ మంత్రిని,కేంద్ర అటవీశాఖ అధికారులను ఎందుకు కలవలేదో చెప్పాలని నిలదీశారు. సిర్పూర్‌లో చట్టబద్ధంగా ఎన్నికల ద్వారా లారీ అసోసియేషన్ అధ్యక్షులుగా తెలంగాణ ప్రాంత వ్యక్తి గెలిస్తే, ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు ఓర్చుకోలేక చట్ట విరుద్ధంగా రెబల్ అసోసియేషన్ ప్రారంభించి, తెలంగాణ నాయకుల మీద ఫేక్ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపై స్థానిక ఎస్పికి ఫిర్యాదు చేశామన్నారు. కేసిఆర్ పాలనలో రైతులు సంతోషంగా ఉన్నారని, రైతు బంధు,రైతు భీమా,కేసిఆర్ కిట్,దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ఇంటింటికి ఒక పథకం అందించారని గుర్తుచేశారు. సిర్పూర్ ప్రజల బతుకులు మరేదాక, నియోజకవర్గం సంపూర్ణ అభివృద్ధి చెందేదాక, పిల్లలకు మంచి చదువులు అందించేందుకు,రైతులు కష్టాలు తీర్చేందుకు సిర్పూర్‌లోనే ఉంటానని, సిర్పూర్ ప్రజలను వదిలి ఎక్కడికి వెళ్లేదిలేదన్నారు. అందుకే రాబోయే స్థానిక ఎన్నికల్లో మళ్లీ కేసిఆర్ పార్టీని గెలిపించాలని కోరారు.స్థానిక ఎన్నికల గెలుపు ద్వారానే కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పాలన్నారు. బెజ్జూర్ నాయకులు అర్షద్ హుస్సేన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు,అర్షద్ హుస్సేన్, మండల అధ్యక్షులు సారయ్య,బిఆర్ఎస్ నాయకులు తిరుపతి, ఖాజా, మండలాల నాయకులు లహెంచు, విశ్వనాథ్, బండు పటేల్,పార్వతి అంజన్న,నక్క మనోహర్, షాకీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత కాలనీల్లో
# పర్యటించిన కలెక్టర్

**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో పట్టణంలోని పలు వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం పరిశీలించారు. శాంతినగర్ చౌరస్తా, సోఫీనగర్, తిరుమల టాకీస్ పరిసరాల్లో పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్, స్థానికులతో మాట్లాడారు. ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, అధికారులు నిరంతరం క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. వర్షాల కారణంగా ఇబ్బందులు తలెత్తితే వెంటనే కలెక్టర్ కంట్రోల్ రూమ్ నంబర్ 9100577132కి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసీల్దార్ రాజు పాల్గొన్నారు.



## బెల్లంపల్లిలో మూడవ లైన్ రైల్వే ట్రాక్‌ను
# ప్రారంభించిన ఎస్ఆర్ఎస్‌బి చైర్మన్

**బెల్లంపల్లి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
బల్లార్షా, బెల్లంపల్లి రైల్వే సెక్షన్ల మధ్య నూతనంగా చేపట్టిన మూడవ లైన్ ట్రాక్‌ను గురువారం సెంట్రల్ రైల్వే సేఫ్టీ బోర్డు చైర్మన్ మాధవి లత ప్రారంభించారు. బెల్లంపల్లి రైల్వేస్టేషన్ లో రైల్వే అధికారులు చేపట్టిన థర్డ్ లైన్ ఫోటో ఎగ్జిబిషన్ ను ఆమె స్వయంగా పరిశీలించారు. రైల్వే విభాగాల అధికారులతో కలిసి బెల్లంపల్లి నుండి రెబ్బెన వరకు నూతనంగా చేపట్టిన థర్డ్ లైన్ ట్రాక్ తో పాటు వాగులపై నిర్మించిన రైల్వే బ్రిడ్జిలను ఆమె పరిశీలించారు. థర్డ్ లైన్ ను పర్యవేక్షించే అధికారులకు సంబంధించిన నూతన కార్యాలయాన్ని ఆమె పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం రైల్వే అధికారులతో కలిసి మంచిర్యాలకు వెళ్లారు.



# పోలీసుల అదుపులో కుంభకోణం సూత్రధారి

- బ్యాంకు నగలు, నగదు రికవరీపై దృష్టి
- ప్రైవేటు ఫైనాన్సియర్ల విచారణ
- రెండు రోజుల్లో తేలనున్న 'లక్కీ భాస్కర్' బండారం




(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)
చెన్నూర్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్రాంచిలో నగలు, నగదు కుంభకోణానికి పాల్పడిన క్యాషియర్‌ను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. రికవరీపై దృష్టి సారించి జైపూర్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణ చేస్తున్నట్లు తెలిసింది. బ్యాంకులో బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి 449మంది రుణం తీసుకోగా.. 402 మందికి సంబంధించినవి గోల్మాల్ అయ్యాయి. 20 కిలోల 496గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.10 కోట్ల నగదు గల్లంతు కావడానికి ప్రధాన కారణమైన క్యాషియర్ నరిగే రవీందర్, అతడికి సహకరించిన తొమ్మిది మందిని గుర్తించి ఎస్‌బీఐ ఆర్ఎం రితేష్ కుమార్ ఈ నెల 21న పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ వేగవంతం చేశారు. గత రెండు రోజుల క్రితం బ్యాంకు బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టుకుని డబ్బులు ఇచ్చిన జిల్లాలోని ఆరు ఫైనాన్సియర్లను పోలీసులు విచారణ చేసినట్లు సమాచారం. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రవీందర్ బుధవారం ముంబాయి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. జైపూర్‌లోని ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ సీఐ దేవేంద్రరావు సమక్షంలో విచారణ చేస్తున్నట్లు సమాచారం. విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. బ్యాంకు నుంచి బంగారం తీసుకెళ్లి మిత్ర బృందానికి అప్పగిస్తే వారంతా ప్రైవేటు ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి నగదు తీసుకొచ్చినట్లు తెలిసింది. ఆరు ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టినట్లు గుర్తించిన పోలీసులు రికవరీపై దృష్టి సారించినట్లు సమాచారం. బంగారు ఆభరణాలు భద్రంగా ఉన్నాయా ఏమైనా గోల్‌మాల్ జరిగే అవకాశం ఉందా అనే కోణంలోనూ విచారణ సాగుతున్నట్లు తెలిసింది. నగలు, నగదు గోల్‌మాల్ వ్యవహారంపై పోలీసులు విచారణ చేస్తుండడంతో బాధితులు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. బంగారు ఆభరణాలు తరలిపోకుండా చర్యలు చేపట్టినట్లు సమాచారం. బంగారం భద్రంగానే ఉన్నట్లుసమాచారం. రెండు రోజుల్లో నిందితుడిని అరెస్టు చూపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



## ముధోల్ ఆస్పత్రిలో వర్షంతో తడిసిన మందులు

### ఆసుపత్రిని పరిశీలించిన తహసీల్దార్

### ఆసుపత్రిలో మందులు తడవకుండా చర్యలు

**ముథోల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
నియోజవర్గ కేంద్రమైన ముధోల్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో వర్షంతో గురువారం మందులు తడిసిపోయాయి. బుధవారం రాత్రి నుండి కురుస్తున్న వర్షంతో ముందే శిధిలావస్థలో ఉన్న ఆస్పత్రి భవనం ఊరవడంతో ఆస్పత్రిలో ఉన్న మందులు తడిసిపోయాయి. గురువారం వర్షం భారీగా కురవడంతో కూడా మరింత ఆసుపత్రి భవనం వర్షపు నీరుతో లోపలతడిసి పోయింది. రోగుల కోసం ఇచ్చే మందులు కూడా వర్షంతో తడిసిపోయాయి. వర్షంతో ఆసుపత్రి ఊండంతో విధులో ఉన్న వైద్య సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయం తెలుసుకోని హుటాహుటిన తహశీల్దార్ శ్రీలత ఆసుపత్రిని సందర్శించారు. తడిచిన మందులను పరిశీలించారు. రోగులకు ఇబ్బందులు కలగకుండా సేవలందించాలని సూచించారు. మందులు తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. దీంతో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ అనిల్ జాదవ్ తక్షణ చర్యలు చేపట్టారు. ఆస్పత్రిలోని మందులను తడవకుండా నిల్వ చేశారు. పలుచోట్ల వర్షంతో కురుస్తుండడంతో తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఆసపత్రిలో రోగులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా వైద్యాధికారి అన్ని చర్యలు తీసుకున్నారని తహశీల్దార్ శ్రీలత తెలిపారు.

## పోలీస్ కమిషనరేట్‌లో వినాయక చవితి

**మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సీపీ అంబర్ కిషోర్ ఝా అధికారులతో కలిసి పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని, అందరు తాము మొదలు పెట్టిన పనులు ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తి అయ్యేటట్లు చూడాలని, కష్టాలను తొలగించి ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మహాగణపతిని మనస్ఫూర్తిగా



కోరుకుంటూ, ముఖ్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలలో ఉన్న సోదరభావం, ఐక్యత ఎంతో సంతోషాన్ని కలిస్తుందన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టం గణన చేపట్టాలి

### అధికారులతో సమీక్షా సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
పంట నష్టం గణన ప్రక్రియ వేగవంతం చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకూ పరిహారం అందించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వ్యవసాయ, ఉద్యావనశాఖ అధికారులతో



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పంట నష్టం సర్వే ప్రక్రియపై ఆరా తీసి వెంటనే నివేదికలు అందించాలని సూ చించారు. మండలాల వారీగా ఇచ్చిన ఆయిల్పామ్ సాగు లక్ష్యాలను సాధించేలా చూడాలని తెలిపారు. యూరియా, ఇతర ఎరువుల కొరత లేకుండా చూ డాలని, నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పిస్తూ దాని లాభాల గురించి వివరించాలని సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి శ్రీధరస్వామి, డీసీవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డుకు చేరిన వాగులో చిక్కుకున్న వ్యక్తి

**సారంగాపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
ద్విచక్రవాహనంపై వెళ్తున్న నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలం దుప్పనాయక్ తండాకు చెందిన జాదవ్ సంజు కుష్టి-కుమారి మధ్యలోగల చిన్న వాగులో చిక్కుకున్నాడు. గ్రామస్తుల సమాచారం మేరకు ఎస్సై ఇమ్రాన్ ఖాన్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. గ్రామ యువకులతో కలిసి తాడు సాయంతో అతడిని బయటకు చేర్చారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన తహసీల్దార్ ఎంఏ కలీమ్ ను కల్వర్టుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరారు. ఆయన వెంట ఎంపీడీవో శేఖర్, ఆ నాగో రావ్, పంచాయతీ కార్యదర్శి దత్తాద్రి, జూనియర్ అసిస్టెంట్ పెద్దులు ఉన్నారు.





## ఆది కర్మయోగి పథకం ద్వారా గిరిజనులకు సంక్షేమ అభివృద్ధి పథకాల అమలు

### గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు అంబాజి

**ఉట్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
గిరిజనులలో వెనుకబడి ఉన్నవారికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించేందుకు ఆది కర్మయోగి పథకం ద్వారా కృషి చేయడం జరుగుతుందని గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు జాదవ్ అంబాజీ అన్నారు. గురువారం ఉట్నూర్ కొమరం భీం కాంప్లెక్స్ లోని పి.ఎం.ఆర్.సి.లో ఏర్పాటు చేసిన బ్లాక్ మాస్టర్స్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మాట్లాడుతూ గిరిజనులకు విద్య, వైద్యం, త్రాగునీరు, సమతుల ఆహారం, ఉపాధి అవకాశాలు అందించడమే లక్ష్యంగా ఆది కర్మయోగి పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. 7 శాఖల ఉద్యోగులు సమన్వయంతో గిరిజన గ్రామాలలో వారి స్థితిగతులను అధ్యయనం చేసి వారిని ప్రోత్సహించి అభివృద్ధి వైపు అడుగులు వేసే విధంగా చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత బ్లాక్ లెవెల్ మాస్టర్స్ దేనని అన్నారు. గిరిజనుల అవసరాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, వారి సంక్షేమం దిశగా కృషి చేయాలని తెలిపారు. దేశంలోని 30 రాష్ట్రాలు, 550 జిల్లాలలోని లక్ష గ్రామాలలో ఉన్న 20 లక్షల మంది గిరిజనులలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, తద్వారా మిగతా గిరిజనులను చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా పని చేయాలని తెలిపార. 3 రోజులపాటు శిక్షణ కొనసాగుతుందని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలతో గిరిజనులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఆది కర్మయోగి పథకం విజయవంతం చేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓపివి టి.జి. మెస్రం మనోహర్, ఐ.టి.డి.ఎ. ఈఈ తానాజీ, ఎసిఎంఓ. అర్క జగన్, పేసా సమన్వయకర్త వసంతరావు, జిల్లా గిరిజన క్రీడ అధికారి పార్థసారథి, దేవరావ్, ఎ.టి.డి.ఓ.లు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కల్వర్టు నిర్మించాలని అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో

**తలమడుగు, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కోడథ్ గ్రామ సమీపంలోగల పీహెచ్సీ వద్ద కల్వర్టు నిర్మించాలని గ్రామస్తులు వర్షాన్ని కూడా లెక్కచేయకుండా గురువారం అంతర్రాష్ట్ర రహదారిపై ఆరుగంటల పాటు రాస్తారోకో చేశారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచి ట్రాఫిక్ అంతరాయమేర్పడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షాలకు గ్రామంలోని 30 ఇళ్లలోకి వరదనీరు చేరి నిత్యావసరాలు, ఆహార పదార్థాలు తడిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసేదాకా రాస్తారోకో కొనసాగిస్తామని హెచ్చరించారు. తహసీల్దార్ రాజ్ మోహన్, ఎస్సై రాధిక, ఎంపీడీవో శంకర్ విషయం జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణానికి వెంటనే రూ.20 లక్షల నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు రాస్తారోకో విరమించారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 3,53,904 మంది ఓటర్లు

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని 15 మండలాల్లో 3,53,904 మంది ఓటర్లు ఉన్నారు. పంచాయతీ ఎన్నికలకు అడుగులు పడుతున్న వేళ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతిగౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండలాల వారీగా ఓటరు జాబితా విడుదల చేశారు. జిల్లాలోని 15 మండలాల్లో 3,53,904 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1,76,610 మంది, మహిళలు 1,77,274 మంది మహిళలు ఉన్నారు. ఆసిఫాబాద్‌లో 30,324 మంది, బెజ్జూరులో 23, 734 మంది, చింతలమానేపల్లిలో 23,955 మంది ఓటర్లు ఉన్నారు. దహెగాంలో 22,092 మంది, జైనూరులో 24,363 మంది, కాగజ్‌నగర్‌లో 45,242 మంది, కెరమెరిలో 24,026 మంది, కౌటాలలో 27,357 మంది ఉన్నారు. లింగాపూర్‌లో 10,583 మంది, పెంచికల్‌పేటలో 12,302 మంది, రెబ్బెనలో 28,724 మంది, సిర్పూర్(టి)లో 22,182 మంది, తిర్యాణిలో 18,148 మంది, వాంకిడిలో 28,595 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.

**ఓటరు జాబితా ప్రదర్శన...**
రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ



పంచాయతీలకు రెండో విడత సాధారణ ఎన్నికలు నిర్వహించేందుకు మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీల వార్డుల వారీగా గురువా రం ఓటర్లు ముసాయిదా జాబితాను జిల్లా పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రచురించినట్లు ఎంపీడీఓ శ్రీనివాస్ తెలిపారు. సదరు ఓటరు జాబితాల పై ఏమైనా సూచనలు, అక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే లిఖిత పూర్వకంగా 30లోగా దరఖాస్తు సమర్పించాలన్నారు.

**బెజ్జూరు :** బెజ్జూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయ రీల్లో గురువారం ఆయా గ్రామాల కార్యదర్శులు ఓటరు జాబితా నమూనాను ప్రద ర్శించారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లలో జాబితాను ప్రదర్శించామని, అభ్యంతరాలు ఉన్నట్లయితే లిఖిత పూర్వకంగా గ్రామ పంచాయతీలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

**దహెగాం :** దహెగాం మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో గురువారం కార్యదర్శులు ఓటరు జాబితాను ప్రదర్శించారు. వార్డుల వారీగా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలలో ప్రదర్శించినట్లు పేర్కొన్నారు. ఓటరు జాబితాపై అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా ఫిర్యాదులు చేయవచ్చని కార్యదర్శులు పేర్కొన్నారు.

**కెరమెరి :** కెరమెరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితాను గురువారం కార్యదర్శులు ప్రచురించినట్లు ఎంపీడీవో అంజద్‌పాషా తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30లోగా ఎంపీడీవో కార్యాలయంలో తెలపాలని సూచించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో ఉమ్‌షరీఫ్, కార్యదర్శులు ఉన్నారు.

**సిర్పూర్(టి) :** ఓటరు జాబితాపై ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో సత్య నారాయణ అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఓటరు జాబితాను గురువారం ప్రచురించారు.



## 54 అడుగుల భారీ వినాయకుడు

### ఖైరతాబాద్ తర్వాత ఆదిలాబాద్ జిల్లాలోనే ఎత్తయిన గణనాథుడు

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ రాష్ట్రంలో ఎత్తున వినాయకుని విగ్రహం అంటే అందరికీ టక్కున గుర్తుకు వచ్చేది ఖైరతాబాద్ గణనాథుడే. అదేమదిరిగా ఆదిలాబాద్‌లో సైతం గత కొన్నేళ్లుగా ఎత్తయిన గణనాధుని ప్రతిష్టించి గణేష్ ఉత్సవాలకు వన్నెతెస్తున్నారు ఆదిలాబాద్ వాసులు. ఖైరతాబాద్ గణనాథుని తర్వాత ఎత్తున విగ్రహం ఆదిలాబాద్‌లో ప్రతిష్టించారు. కుమార్ జనతా గణేష్ మండలి ఆధ్వర్యంలో మండపం నిర్వాహకులు భారీ ఎత్తున గణనాథున్ని ప్రతిష్ఠియించారు. నూతి మీది గణపతిగా ప్రసిద్ధిగాంచిన కుమార్ జనతా గణేష్ మండలి ఆధ్వర్యంలో 54 అడుగుల ఎత్తున విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు. ఈ భారీ విగ్రహం ఆదిలాబాద్ చెందిన ప్రముఖ విగ్రహా శిల్పి ఊరే గణేష్ చేతుల్లో రూపుదిద్దుకుంది. ఎత్తయిన గణనాథుడిని చూసేందుకు ఆదిలాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన అనిల్ జాదవ్



**నేరడిగొండ, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
భారీ వర్షాలు కురుస్తున్నందున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండలంలోని వాంకిడి వాగు, చెక్ డ్యాంలను గురువారం పరిశీలించారు. మండల కేంద్రంలో నీట మునిగిన పలు కాలనీల్లో పర్యటించారు. బ్రిడ్జిలు, డ్రైనేజీలను పరిశీలించారు. అత్యవసరమైతేనే బయ టకు రావాలని, వాగులు, వంకల వైపు వెళ్లొద్దని సూచించారు. మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, నాయకులు వెంకటరమణ, దేవేందర్‌రెడ్డి, సురేందర్, గులాబ్, సంతోష్, శాదాబ్, శ్రీధర్ రెడ్డి ఉన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని నేరడిగొండలో ఆయన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని కోరకునున్నట్లు తెలిపారు. వివనాయకుడి దయతో అందరి విఘ్నాలు తొలిగిపోవాలన్నారు.



## నకిలీ సర్టిఫికెట్లు ఇప్పించిన నలుగురిపై కేసు

### రాజస్థాన్‌కు చెందిన వ్యక్తికి ఇంద్రవెల్లి చిరునామాతో సర్టిఫికెట్ జారీ



**ఇంద్రవెల్లి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
నకిలీ సర్టిఫికెట్లు ఇప్పించిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్ తెలిపారు. బుధవారం రాత్రి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన జతిన్‌సింగ్‌కు సెంట్రల్ ఫోర్స్‌లో ఉద్యోగం కోసం ఇంద్రవెల్లి చిరునామాపై రెసిడెన్స్ సర్టిఫికెట్ అవసరమైంది. మండల కేంద్రంలోని కొబ్బయ్‌రీడకు చెందిన గేడం భరత్‌ను కలిసి విషయం చెప్పడంతో రూ. 15 వేలకు ఒప్పందం కుదుర్చుకుని జతిన్‌సింగ్ ఆధార్ కార్డుపై రాజస్థాన్ అడ్రస్‌కు బదులుగా ఇంటినంబర్ 1-42, కొబ్బయ్‌రీడ, ఇంద్రవెల్లి అని మార్పు చేసి తహ సీల్దార్ కార్యాలయం నుంచి సర్టిఫికెట్ ఇప్పించాడు. విషయం తెలుసుకున్న భీంనగర్‌కు చెందిన ఆచార్యదత్త విషయం బయటకు రాకుండా ఉండాలంటే డబ్బులు ఇప్పించాలని డిమాండ్ చేయడంతో అతని స్నేహితుడు ధరత్‌సింగ్ ద్వారా రూ. 10వేలు ఇప్పించాడు. విచారణలో సర్టిఫికెట్ నకిలీదని తేలడంతో ఇంద్రవెల్లి ఎస్బీ కానిస్టేబుల్ కొడప రామారావు ఫిర్యాదు మేరకు నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన మహిళ



**మందమర్రి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ఆన్‌లైన్ పెట్టుబడి మోసం వెలుగులోకి వచ్చింది. మందమర్రి లోని ప్రాణహిత కాలనీ చెందిన ఒక మహిళ సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి సుమారు రూ. 6,37,760 పోగొట్టుకున్నారు. మే 3వ తేదీన బాధితురాలు తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక ప్రకటన చూశారు. పెట్టుబడి పెడితే డబ్బు రెట్టింపు అవుతుందని ఆ ప్రకటనలో ఉండటంతో, దానిని నమ్మి ఆ లింక్‌పై క్లిక్ చేశారు. ఆ ప్రకటన ద్వారా సైబర్ నేరగాళ్లు బాధితురాలిని టెలిగ్రామ్ యాప్‌లో చేరమని సూచించారు. మొదట నమ్మకం కలిగించడానికి, బాధితురాలి ఖాతాలో రూ. 5,000 జమ అయినట్లు చూపించారు. కానీ ఆ డబ్బును విత్ డ్రా చేసుకోవడానికి వీలు కాలేదు. మీ అకౌంట్ వివరాలు మా వద్ద ఉన్నాయని, మరింత డబ్బు పంపకపోతే నష్టపోతారని మాయమాటలు చెప్పి ఒత్తిడి చేశారు. వారి మాటలు నమ్మిన బాధితురాలు, తన బ్యాంకు ఖాతా తో పాటు, తన స్నేహితుల ద్వారా కూడా నగదును వారు చెప్పిన వేర్వేరు గుర్తు తెలియని బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. బాధితురాలు వారి గుర్తింపును అడగ్గా, తాము "నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్" మరియు "నేషనల్ క్రైమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నెట్‌వర్క్‌కు చెందినవారమని నమ్మించడానికి కొన్ని నకిలీ పత్రాలు టెలిగ్రామ్ ద్వారా పంపించారు. పంపిన డబ్బు తిరిగి ఇవ్వమని అడగ్గా, ఆమె అకౌంట్ హోల్డ్‌లో ఉందని, మరిన్ని డబ్బులు పంపితేనే అన్‌హోల్డ్ చేస్తామని చెప్పి మరింత డబ్బు గుంజడానికి ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితులు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. పై ఘటనను దృష్టిలో ఉంచుకుని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మందమర్రి పోలీసులు కోరుతున్నారు. కష్టపడి సంపాదించుకున్న డబ్బును సైబర్ నేరగాళ్ల పాలు చేయవద్దని ఎస్సై రాజశేఖర్ హెచ్చరించారు.

## సినీఫక్కీలో ఆర్మీ జవాన్ కిడ్నాప్

**గుడిహత్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
సినీ ఫక్కీలో కిడ్నాప్‌కు గురైన ఓ ఆర్మీ జవాన్‌ను పోలీసులు కాపాడిన సంఘటన మండలంలో కలకలం రేపింది. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలానికి చెందిన ఆర్మీ జవాను శివప్రసాద్ మంగళవారం మన్నూర్‌లో ఉండే తన సోదరి ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న ఇచ్చోడ మండలం నర్సాపూర్‌కు చెందిన ఆరుగురు వ్యక్తులు రాత్రి షిఫ్ట్ డిజైర్, బొలెరో పికప్ వాహనాల్లో వచ్చి అతన్ని కిడ్నాప్ చేసి కారులో తీసుకెళ్లారు. గమనించిన బంధువు కరాడ్ సచిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించారు. రాత్రి ఒంటిగంట సమయంలో శివ ప్రసాద్ సెల్‌ఫోన్ లొకేషన్ ఆధారంగా నర్సాపూర్‌లో ఉన్నట్లు గుర్తించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా నర్సాపూర్ గ్రామానికి చెందిన తమ బంధువుల పరువు తీస్తున్నాడన్న కారణంతో శివప్రసాద్‌ను కిడ్నాప్ చేసి తీసుకెళ్లి చిత్రహింసలకు గురి చేసినట్లు తెలుస్తోంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## అత్తింటి వేధింపులు తాళలేక కోడలు ఆత్మహత్య

**చెన్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో విషాదం జరిగింది. అత్తింటి వేధింపులు భరించలేక వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై శ్యామ్‌పటేల్ తెలిపిన వివరాల ప్రకారం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన తోడే రవళి(37)ని ఆమె అత్త రాజు భాయ్ గత కొన్ని రోజులుగా మానసికంగా వేధింపులకు గురి చేస్తుండేదని తెలిపారు. ఈ క్రమంలో తాను పెళ్లిలో పెట్టిన బంగారం తనకు ఇవ్వాలని లేదా డబ్బులు ఇవ్వాలని ప్రతిరోజు వేధింపులకు గురి చేసే దని ఇదే క్రమంలో మరోసారి ఇద్దరి మధ్య గొడవ జరిగిందని తెలిపారు. గొడవ భరించలేక తన ఇద్దరు పిల్లలను లంచ్ బాక్స్ తయారు చేసి స్కూల్ కి పంపి భర్త రవి విధులకు వెళ్లిన తర్వాత ఇంట్లో ఉరివేసుకుని మృతి చెందిందని ఆయన తెలిపారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని ఎస్సై చేరుకొని మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్న ట్లు తెలిపారు. మృతురాలి భర్త 108లో విధులు నిర్వహిస్తున్నారు.



# క్రీడాకారులకు స్ఫూర్తి ధ్యాన్ చంద్



## వర్తమాన క్రీడాకారులకు దిక్సూచి
## దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు

**ప్రభాత సమాచారం** భారత హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా భారతదేశంలో ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. తన అద్భుతమైన క్రీడా నైపుణ్యంతో దేశాన్ని ప్రపంచవ్యాప్తంగా గర్వించేలాగా చేశారు. క్రీడలు మనుషుల జీవితంలో ఎంత ముఖ్యమో గుర్తుచేసేందుకు, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఈ దినోత్సవాన్ని దేశమంతా ఘనంగా జరుపుకుంటారు. 1905లో జన్మించిన ధ్యాన్ చంద్ 1928, 1932, 1936 ఒలింపిక్స్‌లలో భారత హాకీ జట్టును బంగారు పతకాల దిశగా నడిపించారు.ఆయన ఆటతీరు చూసి ప్రపంచమంతా ఆశ్చర్యపోయింది. జర్మనీ నియంత హిట్లర్ సైతం ఆయనకు సైన్యంలో ఉన్నత పదవి ఇవ్వడానికి ప్రయత్నించాడని చరిత్ర చెబుతుంది. భారత క్రీడా చరిత్రలో ధ్యాన్ చంద్ పేరు ఎప్పటికీ చెరగని అక్షరాలతో నిలిచిపోయింది.

**క్రీడల ప్రాముఖ్యత**

క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, శారీరక ఆరోగ్యం, మానసిక స్థిరత్వం, క్రమశిక్షణ, జట్టు భావన, ఓటమి–విజయాలను సమానంగా స్వీకరించే ధైర్యాన్ని పెంచుతాయి. ఒక ఆటగాడు క్రమం తప్పకుండా శిక్షణ తీసుకుంటే శారీరక దృఢత్వం, మానసిక చురుకుదనం, సృజనాత్మకత పెరుగుతాయి. దేశభక్తి, జాతీయ గౌరవాన్ని నిలబెట్టడంలో క్రీడల పాత్ర చాలా గొప్పది. క్రీడల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారుల జాతీయ పతాకాలను గౌరవ సూచకంగా ఎగరవేస్తారు. అంటే ఒక దేశపు జాతీయ పతాకం మరో దేశంలో రెపరెపలాడాలంటే అది కేవలం క్రీడలకే సాధ్యమవుతుంది. భారత దేశంలో క్రీడలు పాఠశాల, కళాశాల, అఖిలభారత విశ్వవిద్యాలయాల స్థాయి భారతదేశంలో గుర్తింపు పొందిన క్రీడా సంఘాలు నిర్వహించే పోటీలు విశ్వ క్రీడలైన ఒలింపిక్స్, కామన్వెల్త్ , ఆఫ్రో ఏషియన్, ఏషియన్ సీనియర్ నేషనల్స్ నేషనల్స్. ఈ క్రీడలు విద్యార్థుల క్రీడా ప్రతిభను బయటకు తీయడానికి ఒక సోపానంగా ఉపయోగపడుతున్నాయి. ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఒక అద్భుతమైన క్రీడా పాలసీని తీసుకొని వచ్చారు. క్రీడా యూనివర్సిటీని తీసుకొని వచ్చిన ప్రభుత్వం మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికి సీఎం కప్ దోహదపడుతుంది. క్రీడా రిజర్వేషన్ ను కూడా క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో సముచిత స్థానం కల్పించాలని ఒక మంచి ఉద్దేశంతో తీసుకురావడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుండి తెలంగాణ క్రీడా కుసుమాలైన జీవంజి దీప్తి సిరాజ్, సానియా మీర్జా, వెంకట్ నారాయణ, శంకర్ వంటి క్రీడాకారులు వర్తమాన క్రీడాకారులకు దిక్సూచి అన్నారు.



**జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహణ**

జాతీయ క్రీడా దినోత్సవం రోజు దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, క్రీడా సంస్థలు వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తాయి. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్ర క్రీడా పురస్కారాలు ప్రదానం చేస్తారు. అర్జున అవార్డు, ద్రోణాచార్య అవార్డు, ధ్యాన్ చంద్ అవార్డు, రాజీవ్ గాంధీ ఖేల్ రత్న (ప్రస్తుతం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న) వంటి ప్రతిష్టాత్మక అవార్డులు ఈ రోజు క్రీడాకారులకు ప్రదానం చేస్తారు. ఈ అవార్డులు క్రీడాకారులను ప్రోత్సహించి, మరింత కృషి చేయడానికి ప్రేరణనిస్తాయి.

### యువతకు స్ఫూర్తి

జాతీయ క్రీడా దినోత్సవం యువతలో శారీరక దారుఢ్యం, క్రీడా పట్ల ఆసక్తిని పెంచుతుంది. నేటి యువత ఎక్కువగా మొబైల్, టెక్నాలజీ వినియోగంలో మునిగిపోతూ శారీరక చలనం తగ్గిపోతోంది. కాబట్టి క్రీడల్లో పాల్గొనడం ఆరోగ్యానికి మాత్రమే కాక, వ్యక్తిత్వ వికాసానికి కూడా ఎంతో అవసరం. జాతీయ క్రీడా దినోత్సవం మనకు క్రీడల ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరిని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రేరేపిస్తుంది. ధ్యాన్ చంద్ గారి వంటి క్రీడా మహనీయుల త్యాగాలు, కృషి మనకు ఆదర్శం కావాలి. ఈ దినోత్సవాన్ని మనమంతా క్రీడాస్ఫూర్తితో జరుపుకుని, దేశానికి గౌరవం తెచ్చే ఆటగాళ్లుగా తయారుకావడానికి కృషి చేయాలి.

**ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా**







# జిల్లాలో యూరియా కొరత లేదు

- మంచిర్యాల జిల్లాలో సమృద్ధిగా ఎరువులు
- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అందుబాటులో 1035.035 మెట్రిక్ టన్నుల యూరియా
- జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛత్రు నాయక్

**మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)** మంచిర్యాల జిల్లాలో వ్యవసాయ సాగుకు సరిపడా యూరియా, ఎరువులు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛత్రు నాయక్ గురువారం తెలిపారు. జిల్లాలో 1035.035 మెట్రిక్ టన్నుల యూరియా, 742.2 మెట్రిక్ టన్నుల డి.ఎ.పి., 772.25 మెట్రిక్ టన్నుల ఎం.ఓ.పి., 4066.025 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, ఎస్.ఎస్.పి. 414 మెట్రిక్ టన్నులు ఇలా 7029.51 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరం మేరకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

**ఫర్టిలైజర్ దుకాణాలలో...**

జిల్లాలోని 18 మండలాల్లోని హెూల్ సేల్, రిటైల్ దుకాణాలతో పాటు మార్క్ ఫెడ్ బఫర్ లో జిల్లాకు అవసరమైన నిలువలున్నాయని డీఏఓ ఛత్రూ నాయక్ వెల్లడించారు. జిల్లాలోని రిటైలర్‌ల వద్ద 5332.325 (యూరియా 391.35, డి.ఎ.పి. 567.85, ఎం.ఓ.పి. 382.55, కాంప్లెక్స్ 3625.075, ఎస్.ఎస్.పి. 365.5 ) మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే హెూల్ సేల్ డీలర్ల వద్ద 849.49 (యూరియా 12.69, డి.ఎ.పి. 50, ఎం.ఓ.పి. 389. 7, కాంప్లెక్స్ 347.6, ఎస్.ఎస్.పి. 48.5) మెట్రిక్ టన్నులు, మార్కెఫెడ్ బఫర్ లో 548.695 (యూరియా 330. 995, డి.ఎ.పి. 124.35, కాంప్లెక్స్ 93.35 ) మెట్రిక్ టన్నులు, కమీషనర్ రిజర్వ్ పూల్ లో 300 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.



# జర్నలిస్టుల ముసుగులో బెదిరింపులు

**ఇద్దరు అరెస్టు, రిమాండ్‌కు తరలింపు - వివరాలు వెల్లడించిన ఎస్సై మజారోద్దీన్**

**మంచిర్యాల, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

పత్రికా రంగం విశ్వసనీయతను దెబ్బతీస్తూ జర్నలిస్టుల పేరుతో ముసుగులు వేసుకుని ప్రజలను బెదిరించే ఘటన గురువారం మంచిర్యాలలో వెలుగులోకి వచ్చింది. ఓ న్యూస్ ఛానల్ పేరిట నకిలీ ఐడీ కార్డులు తయారు చేసుకుని బార్ మేనేజర్లను, వ్యాపారులను ఉచిత సేవలకు ఇవ్వాలని ఒత్తిడి చేసిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. టౌన్ ఎస్సై మజారోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్పీ రోడ్‌లోని శ్రీ సాయి శ్రీనివాస బార్‌లో సయ్యద్ సిరాజ్ అనే వ్యక్తి మద్యం సేవించి ఉచిత బిర్యానీ ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఇవ్వకపోతే మీడియా పేరుతో ఇబ్బందులు కలిగిస్తానని హెచ్చరించాడు. విచారణలో సిరాజ్ స్నేహితుడు బండి కిరణ్, ఓ న్యూస్ ఛానల్ పేరిట నకిలీ ఐడీ కార్డు తయారు చేసి ఇచ్చినట్టు బయటపడింది. ఇద్దరూ కలిసి కొంతకాలంగా జర్నలిస్టుల ముసుగులో వ్యాపారులను బెదిరిస్తూ వస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కోర్టులో హాజరుపర్చిన వారిని మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా, వారిని లక్షెట్టిపేట జైలుకు తరలించారు.






## దాడి చేసిన వ్యక్తి అరెస్ట్

**బెల్లంపల్లి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్దగల దత్తాత్రేయ మెడికల్ షాప్ ఎదుట ఒక వ్యక్తిపై హత్య ప్రయత్నం చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటనలో కాంట్రాక్టర్ బస్తీకి చెందిన రౌడీ షీటర్ గొర్ల అఖిల్‌ను అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. మెడికల్ షాపులో పనిచేస్తున్న చొక్కాల సతీష్ అనే యువకుడిని బండ రాయితో తలపై కొట్టి తీవ్రంగా గాయపరచాడని తెలిపారు. బాధితుడు సతీష్ అతని స్నేహితుడు తిరుపతికి రూ 2 లక్షలు ఇచ్చి అడిగే ప్రయత్నంలో అఖిల్ జోక్యం చేసుకొని కొట్టినట్లు తెలిపారు. అఖిల్ పై బెల్లంపల్లి వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లలో ఇప్పటికే 6 కేసులు నమోదయి ఉన్నట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, వారిపై అవసరమైతే పిడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## కడెం కాలువలో పడి వ్యక్తి మృతి



**జన్నారం, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

ప్రమాదవశాత్తు కడెం కెనాల్ డిస్ట్రిబ్యూటరీ-12లో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన జన్నారం మండలంలోని మర్రిగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపిన వివరాల ప్రకారం, మర్రిగూడ గ్రామానికి చెందిన బాదావత్ గంగాధర్ ( 25) వ్యక్తి పనుల నిమిత్తం బయటకు వెళ్లి తిరిగి రాకపోగా గురువారం 8 గంటల సమయంలో కడెం కాల్వ 12వ డిస్ట్రిబ్యూటర్ పిల్ల కాలువలో మృతి చెంది ఉండాడని తెలిపారు. 27న ఇంటికి వచ్చే సమయంలో కురుస్తున్న అధిక వర్షాలకు కాలుజారి కాలువలో పడడంతో మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందన్నారు. మృతునికి భార్య మంజుల ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## యువకుడికి దేహశుద్ధి



**మందమర్రి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

మండలంలో షాకింగ్ ఘటన వెలుగు చూసింది. మందమర్రి పట్టణంలోని ఒకటో జోన్‌కు చెందిన గంధం శ్రీకాంత్(31) ఓ మహిళ(55) పై దాడికి దిగారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన ముందు ఇంట్లో ఉన్న మహిళను పిలిచి.. పప్పు ఉడికిందా లేదా అని చూడమని ఆ మహిళను కొట్టడమే కాకుండా డబ్బులు ఇస్తాను నేను చెప్పినట్టు వినాలి లేనియెడల చంపేస్తా అని బెదిరించాడు. మహిళ గట్టిగా అరవడంతో బాధితురాలి కోడలు వచ్చే సరికి నిందితుడు శ్రీకాంత్ గోడదూకి పారిపోయాడు. ఈ క్రమంలో స్థానికులు నిందితుడిని పట్టుకొని చెట్టుకు కట్టేశారు. అనంతరం ఈ సంఘటన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## అతిగా మద్యం తాగిన వ్యక్తి.. పంట చేనులోనే పోయిన ప్రాణం



**బెజ్జూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

తాగుడుకు బానిసైన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషాద ఘటన జిల్లాలోని బెజ్జూర్ మండలం ఎలుకపెల్లి (బి) గ్రామంలో చోటుచేసుకుంది. బెజ్జూర్ ఎస్సై సర్దాజ్ పాషా తెలిపిన కథనం ప్రకారం.. బెజ్జూరుమండలంలోని ఎలుకపల్లి బి గ్రామానికి చెందిన నికాడి వసంత్(35) అనే వ్యక్తి అతిగా మద్యం సేవించి మృతి చెందినట్లు తెలిపారు. ఈ నెల 26న పొలాల పండుగ సందర్భంగా అతిగా మద్యం సేవించి, పంట చేను లోకి వెళ్లి తిరిగి రాలేదన్నారు. గురువారం ఉదయం ఎలుక పెల్లి గ్రామానికి చెందిన మాందూరి మల్లేష్ పత్తి పంటలో నికాడి వసంత్ మృతదేహాన్ని గుర్తించిన ట్లు ఎస్సై తెలిపారు. దీంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారించగా, నికాడి వసంత్ అతిగా మద్యం సేవించి, మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య నికాడి కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నారు.



## పోలీసు వాహనాన్ని ఢీ కొట్టిన లారీ

### సీఐ, కానిస్టేబుల్‌కు గాయాలు

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

బోరజ్ మండలం డొలారా వద్ద జాతీయ రహదారిపై జైనథ్ సీఐ సాయినాథ్, కానిస్టేబుల్ షబ్బీర్ లు విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అతి వేగంగా వచ్చిన కంటైనర్ వీరి వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సీఐ, కానిస్టేబుల్ లు గాయపడ్డారు. వారిని ఆదిలాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా.. గాయపడ్డ ఎస్సై, కానిస్టేబుల్‌ని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు.

## నకిలీ పత్రాలతో ఓట్ల బదిలీ

**ఇచ్చోడ, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలో నకిలీ పత్రాలతో ఓటర్ల ఓటు హక్కులను బదిలీ చేసిన ఘటనలో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు కదం విశాల్, సిందే అచ్యుత్, కదం ధనరాజ్ నకిలీ రెసిడెన్షియల్ సర్టిఫికెట్లు తయారు చేసి ఎలక్ట్రోరల్ పోర్టల్ ద్వారా మార్పిడి జరిపినట్లు సీఐ బండారి రాజు తెలిపారు. వారికి సహకరించిన ఇచ్చోడ ఆర్ఐ హుస్సేన్ ను కూడా నిందితుడిగా చేర్చారు.



## బస్సు ఎక్కుతుండగా నగదు చోరీ

**బెల్లంపల్లి, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని గ్రామీణ బస్టాండ్ వద్ద గురువారం ఆర్టీసీ బస్సు ఎక్కుతున్న వ్యక్తి దగ్గర నుండి గుర్తు తెలియని వ్యక్తులు రూ. 40 వేలు చోరీ చేసిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. దహేగాం మండలం కల్వాడ గ్రామానికి చెందిన పెద్దల ఆశన్న అనే వ్యక్తి అవసరాల రీత్యా ఇంట్లో నుండి తెచ్చిన బంగారం బెల్లంపల్లి బజార్ ఏరియాలో గల బంగారు దుకాణంలో కుదువ పెట్టి వచ్చిన రూ. 40 జేబులో పెట్టుకొని గ్రామీణ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కుతుండగా జేబులోని డబ్బులు పోగొట్టుకున్నాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకుని బస్సులో తనిఖీలు చేశారు. ప్రయాణికులెవరి వద్ద డబ్బులు లభించకపోవడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చోరీ కేసులో ఒకరి అరెస్టు

**కుభీర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని హల్దా గ్రామంలో సురం మల్లేశ్ నివాసంలో చోరీకి పాల్పడిన అదే గ్రామానికి చెందిన సిమాల్ విఠల్ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 26న సురం మల్లేష్ ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి లక్ష్మణచాందకు వెళ్లాడు. సాయంత్రం వచ్చి చూడగా ఇంటితాళం పగులగొట్టి ఉంది. 27న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా క్లూస్ టీం, ఫింగర్ ప్రంట్ నిపుణులు వచ్చి ఆధారాలు సేకరించారు. పోలీసులు గురువారం పోలీసులను చూసి విఠల్ పారిపోతుండగా పట్టుకున్నారు. విచారించగా నేరం ఒప్పుకుని బంగారు కమ్మలు చూయించాడు.



## వింత గొర్రె పిల్ల జననం

**ఆసిఫాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్‌పేట్ మండలం పోతపల్లి గ్రామంలో గురువారం ఓ గొర్రె ఏడు కాళ్లు.. రెండు కడుపులు.. రెండు తోకలు.. ఒక తలతో వింత గొర్రె పిల్లకు జన్మనిచ్చింది. అయితే అది పుట్టిన కాసేపటికే ఆ గొర్రె పిల్ల మృతి చెందింది. ఈ వింత జీవిని చూసేందుకు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వింత జీవిని చూసి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పిన జ్ఞాన సారాన్ని గుర్తు చెస్తున్నాయని ప్రజలు వ్యాఖ్యానించారు.

## మహిళలపై దాడులకు హెచ్చరికగా నిలిచే తీర్పు

**ఆదిలాబాద్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు జైనూర్ మండలానికి చెందిన మహిళపై అత్యాచారయత్నం, హత్యాయత్నం చేసిన షేక్ మగ్దూం (49)కు జీవిత ఖైదు, రూ. 30 వేల జరిమానా విధించింది. గురువారం ఈ కేసులో శీఘ్ర దర్యాప్తు జరిపి సాక్ష్యాలను సమర్పించిన పోలీసుల కృషిని, స్పెషల్ పీపీ రమణారెడ్డి కృషిని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ప్రశంసించారు. లైంగిక వేధింపులకు పాల్పడే వారికి ఇది గట్టి హెచ్చరిక అని, మహిళల భద్రతపై పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఎస్పీ తెలిపారు.

## అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

**జైపూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

జైపూర్ మండలం గంగిపల్లికి చెందిన సంపత్ అనే కూలీ, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి తీసుకున్న అప్పులు తీర్చలేక గురువారం వెలిశాల మల్లన్న గుడి దగ్గర పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## ఆగి ఉన్న బస్సును ఢీకొన్న మూడు లారీలు

**మామడ, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పులిమడుగు గ్రామ సమీపంలోని బైపాస్ జాతీయ రహదారిపై గురువారం ఆగి ఉన్న బస్సును మూడు లారీలు ఒకదానికొకటి ఢీకొనడంతో ప్రమాదం సంభవిం చింది. ఇందులో ముగ్గురికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తుంది. ఎవరికి ఎలాంటి ప్రాణా నష్టం సంభ వించలేదు ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..







# వదరలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

**లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఇందిరమ్మ ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలి**
**రాంపూర్ తిమ్మాపూర్ తపాలాపూర్ చింతగూడ గ్రామాల్లో ముంపు, ప్రాంతాలను**
**పంట నష్టాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**జన్నారం, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

కురుస్తున్న అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకుంటామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం జన్నారం మండలం లోని రాంపూర్ తిమ్మాపూర్ తపాలాపూర్ చింతగూడ గ్రామాల్లో, పర్యటించి, అధిక వర్షాలకు నష్టపోయిన పంటలను పరిశీలించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జీ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాపై ప్రత్యేక సిద్ధ తీసుకొని అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ కురుస్తున్న వర్షాలు వరద ప్రభావిత ప్రాంతాల గురించి తెలుసుకుంటున్నార న్నారు. ప్రజలకు ఎలాంటి ప్రాణ హాని జరగకుండా వరదల పట్ల అప్రమత్తంగా అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారన్నారు. రాంపూర్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వరద నీరు చేరి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందికరంగా మారడంతో పరిశీలించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తామన్నారు. అనంతరం అదే గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండను పరిశీలించారు. మొదటి విడతలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మూడు నెలల్లో పూర్తి చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు త్వరత్వరగానే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తిమ్మాపూర్ గ్రామంలో గోదావరి పరివాహక ప్రాంతాన్ని పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులతో మాట్లాడారు. పత్తి మొక్కజొన్న మిర్చి పసుపు ఇతర పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు. గ్రామాల్లో అధిక వర్షాలతో వరదలతో కొట్టుకపోయిన నాలిలను రోడ్లను నూతనంగా నిర్మిస్తామన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గ్రామాల్లో లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా వెంట వెంటనే సంబంధిత అధికారులకు తెలపాలని సూచించారు. తపాలపూర్ చింతగూడ గ్రామాల్లో పంట నష్టాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముసాఫర్ అలీ ఖాన్, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, డైరెక్టర్ ప్రదీప్, మాజీ సర్పంచ్ సుధాకర్ నాయక్, కార్యదర్శి లావణ్య పద్మారావు, శ్రీనివాస్ గుగుల వత్ రవి, చిందం చంద్రయ్య వెంకటస్వామి చిన్నయ్య, జాడి రవి శాంతయ్య, సుధీర్, వినాయక, సత్యనారాయణ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మీకు అండగా మేమున్నాం.. ప్రజలు ఆందోళన చెందవద్దు

**- ఎలాంటి సమస్య వచ్చినా కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వండి - నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడిన కలెక్టర్, అత్యవసరమైతే తప్ప ఎవరూ ఇళ్ల నుండి బయటకు రాకూడదని కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్నవారు, లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారిని గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ప్రాజెక్టులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోవడంతో ఉధృతంగా ప్రవహిస్తున్నాయని, ప్రజలు లోతట్టు పరిసరాలకు వెళ్లరాదని, మత్స్యకారులు, పశు కాపరులు కూడా జాగ్రత్తలు తీసు కో వాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభు త్వానికి నివేదిక అందజేస్తామన్నారు. రోడ్లు, వంతెనలు దెబ్బతిన్న ప్రాంతాల్లో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. లక్ష్మణచందా మండలంలోని మునిపల్లి గ్రామంలో వాగు అవతలి వైపు చిక్కుకుపోయిన శంకర్ అనే పశువుల కాపరిని ఎన్డీ ఆర్ఎఫ్ బృందాల సహకారంతో సురక్షితంగా రక్షించగలిగామని కలెక్టర్ వివరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపడుతున్నారని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

విలేకరులు
కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి
జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా
సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు,
మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ఎస్‌బీఐ బ్యాంకు ఎదుట ఖాతాదారుల ధర్నా

**చెన్నూర్, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**



మంచిర్యాల జిల్లా చెన్నూరు పాత బస్టాండ్ ప్రాంతంలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ లో జరిగిన బంగారం మరియు నగదు లావా దేవి స్కాములో బాధిత ఖాతాదారులు బ్యాంకు ఎదుట ధర్నాకు దిగారు. తాము బంగారం తాకట్టు పెట్టి తీసుకున్న డబ్బులు చెల్లిస్తా మని తమ బంగారం తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. బ్యాంకు అధికారులు చెప్పే మాటలలో తమకు నమ్మకం కలగడం లేదని రోజులు గడుస్తున్నాయని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న భీఆర్ఎస్ నాయకులు బాధితులకు మద్దతుగా ధర్నాకు మద్దతు పలికి బ్యాంకు అధికారులతో మాట్లాడారు. బ్యాంకులో జరిగిన 13.71 కోట్ల స్కామ్‌లో బ్యాంక్ ఉద్యోగితో పాటు ఒక తాత్కాలిక ఉద్యోగి వారితో పాటు లావాదేవీలు జరిపిన మరో 8 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని ఎంక్వయిరీ చేస్తున్నారు.

### 6 గంటల రెస్క్యూ ఆపరేషన్

## పశువుల కాపరి సేఫ్



**లక్ష్మణచందా, ఆగస్టు 28 (ప్రభాత సమాచారం)**

లక్ష్మణచందా మండలం మునిపెల్లి గ్రామంలో వాగు ప్రవాహం అవతల గోదావరి వరద ఉధృతిలో చిక్కుకుపోయిన పశువుల కాపరిని ఎట్టకేలకు సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. రక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చిన నేపథ్యంలో ఆమె స్వయంగా అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో బాధితుడు శంకర్ ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. బుధవారం ముగ్గురు పశువుల కాపరులు శ్రీనివాస్, లింగన్న, శంకర్ అనే ముగ్గురు పశువులు తీసుకువెళ్లారు. ఒక్కసారిగా వరద ఉధృతి పెరిగిపోవడంతో పశువుల కాపరులు వరదలు చిక్కుకున్నారు. నిన్ననే పోలీసుల సహాయంతో లింగన్న, శ్రీనివాస్ ఇద్దరినీ బయటకు తీసుకువచ్చారు. కాగా శంకర్ అని పశువుల కాపరి వరదలోనే చిక్కుకున్నాడు. సుమారు 24 గంటలకు పైగా రాత్రంతా వరదలో చిక్కుకుపోయారు. కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల ఇద్దరు డ్రోన్ల సహాయంతో పశువుల కాపరి శంకర్ గుర్తించారు. ఎన్టీఆర్ఎఫ్ బృందాలు బోటు సహాయంతో శంకర్ సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. ఆయన కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. చికిత్స కోసం బాధితుడిని నిర్మల్ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.

